
# జపాన్ తీరంలో భూకంపం



టోక్యో 8 డిసెంబర్, తరంగాలు:
జపాన్ ఉత్తర తీరంలో 7.6 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. దీంతో సునామీ హెచ్చరికలను జారీ చేశారు. జపాన్ కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 11:15 గంటలకు ఈ భూకంపం సంభవించింది. హెక్కైడో ద్వీపానికి, అమోరి ప్రాంతానికి సమీపంలో సముద్ర ఉపరితలం నుంచి దాదాపు 50 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు జపాన్ వాతావరణ కేంద్రం తెలిపింది. శక్తిమంతమైన ప్రకంపనల కారణంగా అమోరి, హెక్కైడో, ఐవాటే, బ్లూమ్‌బెర్గ్ ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు.


ఎడిటర్ : దర్శం వారరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్, మంగళవారం 9 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :8 పేజీలు 8వెల/5 రూ

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krish-




'ఇండిగో'పై వివరణ

## ఇవ్వాల్సిందే !

రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్
అంతర్గత సమస్యల వల్లే! :
మంత్రి రామ్మోహన్‌నాయుడు

2లో..

జెలెన్‌స్కీ శాంతి ప్రణాళికను

## అంగీకరించడం లేదు : ట్రంప్



ముగిసిన అమెరికా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య చర్చలు

2లో..

తెలంగాణ రైజింగ్

# అన్‌స్టాపబుల్

2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
సేవా, తయారీ, వ్యవసాయ రంగాలుగా అభివృద్ధి విభజన
చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ నుంచి ప్రేరణ
గ్వాంగ్ డాంగ్ ఆర్థిక వ్యవస్థ మాకు నమూనా
ఈ విజన్ కష్టమైనా సాధిస్తాం
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-లో సీఎం రేవంత్ రెడ్డి



2లో..



# కరుణను ప్రపంచీకరించాలి



గాంధీ, నెహ్రూ మార్గంలో రేవంత్
ప్రత్యేక విజన్ దిశగా తెలంగాణ
నోబెల్ గ్రహీత కైలాష్ సత్యార్థి

హైదరాబాద్, 8డిసెంబర్, తరంగాలు:
గాంధీ, నెహ్రూ మార్గంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన నడుస్తోందని బాలల హక్కుల ఉద్యమకారుడు, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక విజన్ దిశగా ముందుకు వెళ్తుందని, గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని అన్నారు. సోమవారం గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి పాలసీని పేదలు, అత్యంత అణగారిన వర్గాలపై దాని ప్రభావం ఆధారంగా నిర్ణయించాలని తొలి ప్రధాని నెహ్రూకు, గాంధీ చెప్పారని.. ఒకవేళ ఆ పాలసీ ఆ పేద లకు సరైన న్యాయం చేయకుంటే చెత్తబుట్టలో పడేయాలని చెప్పారని

వివరాలు 2లో..

కలిసి పనిచేద్దాం.

# అభివృద్ధి సాధిద్దాం

గ్లోబల్ సమిట్ దక్షిణాదికే గర్వకారణం
కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్



హైదరాబాద్, 8డిసెంబర్, తరంగాలు:
"గారడీ మాటలతో అభివృద్ధి జరగదు.. పకడ్బందీ ప్రణాళికతో నిజాయతీగా కష్టపడితేనే ప్రగతి సాధ్యపడుతుంది.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తోంది" అని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల బృందం తెలంగాణ రైజింగ్ సదస్సును చాలా గొప్పగా నిర్వహిస్తున్నారని డీకే శివకుమార్ కొనియాడారు. ఇందులో పాల్గొనడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. సోమవారం గ్లోబల్ సమిట్‌లో పాల్గొన్న ఆయన తెలంగాణలో భవిష్యత్ తరాల కోసం

వివరాలు 2లో..

# పంచాయతీలో కాంగ్రెస్‌కు.. బీసీ కోటా భయం

ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై ఒత్తిడి - ప్రతిపక్షాలు, బీసీ సంఘాలు పోరుబాట - హస్తం పార్టీ నేతల్లో మొదలైన ఆందోళన



హైదరాబాద్, 8డిసెంబర్, తరంగాలు:
తెలంగాణలో ఒకవైపు పంచా యతీ ఎన్నికలు.. మరోవైపు బీసీ రిజర్వేషన్ల పోరాటం.. రెండూ కాంగ్రెస్ పార్టీని కలవరపెడుతూనే ఉన్నాయి. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో.. ప్రతిపక్ష పార్టీలతో పాటు బీసీ సంఘా లు, ఇతర ప్రజాసంఘాలు అధికార పార్టీని వెంటాడుతూనే ఉన్నాయి. పం చాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులను బీసీలకిచ్చిన రిజర్వేషన్ల అమలు హామీ పై స్థానికంగా ఉండే బీసీ నాయకులు ప్రశ్నిస్తున్నారు.అంతేకాకుండా బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం అమలుచేయ డం లేదంటూ మూడురోజుల క్రితం సాయి ఈశ్వరాచారి అత్మహత్యకు పాల్పడిన ఘటన కూడా అధికార కాంగ్రెస్‌ను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. బీసీ నినాదం ముందు సర్కా ర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కూడా కొట్టుకుపోతున్నాయనే అధికార పార్టీ నాయకుల్లోనే చర్చ జరుగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లిన తర్వాత..ఎన్నికలకు వెళితే బాగుండేదనే అభిప్రా యం కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకుల్లో వ్యక్తమవుతోంది. అంతే కాకుండా బీసీ రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని రాహుల్‌గాంధీ ద్వారా లోక్‌సభలో ప్రైవేట్ బిల్లును తెచ్చి ఉంటే.. అప్పుడు కేంద్రం కోర్టులోకి బీసీ బిల్లు వెళ్లేదని, తద్వారా కాంగ్రెస్‌కు కొంతమేర ఉపశమనం కలిగేదని వాదన కూడా వినిపిస్తోంది. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల కోసం డెడికేటెడ్ కమిషన్ వేసి.. కులగణన చేయడంతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ కూడా ఇచ్చింది. రిజర్వేషన్ల పరిమితి 50% దాటవద్దని

వివరాలు 3లో..



## ఎపి బ్రాండ్ పునరుద్ధరించాం

జిఎస్‌డిపి వృద్ధి 11.28%
మీడియాతో సిఎం చంద్రబాబు

అమరావతి8డిసెంబర్, తరంగాలు:
ఎపి బ్రాండ్ పునరుద్ధరించామని తద్వారా క్రమంగా పెట్టుబడులు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి అభివృద్ధి (జిఎస్‌డిపి) 11.28 శాతంగా నమోదైందని, ఇది దేశ జిడిపి (8.7 శాతం) కంటే ఎక్కువని చెప్పారు. ఈ ఆర్థిక గణాంకాలను సచివాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రాష్ట్రంలో నీటిభద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వ్యయం తగ్గింపు, ప్రొడక్టు పర్ఫెక్షన్, డీప్ టెక్ వంటి 10 సూత్రాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. తద్వారా గతంతో పోలిస్తే మెరుగైన వృద్ధిరేటు గణాంకాలు నమోదవుతున్నాయని చెప్పారు. గతేడాది 2వ త్రైమాసికంలో జిఎస్‌డిపి 10.17 శాతంగా ఉందని, దీని విలువ రూ.3,59,778 కోట్లు అని తెలిపారు. ఈ త్రైమాసికంలో గతం కంటే 1.11 శాతం పెరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల వృద్ధి 10.70 శాతం, పరిశ్రమల

వివరాలు 3లో..

## వందేమాతరం స్ఫూర్తితో 2047 వికసిత్ భారత్



వందేమాతర గీతాన్ని నెహ్రూ ముక్కలు చేశారు!
ముస్లిం లీగ్ నేత జిన్నాకు నెహ్రూ తలొగ్గారు
కొన్ని చరణాలు ముస్లింలను రెచ్చగొట్టేలా ఉన్నాయని బోస్‌కు లేఖ రాశారు
ఈ క్రమంలోనే గీతాన్ని రెండు చరణాలకు పరిమితం చేశారు..
పార్లమెంట్ వేదికగా ప్రధాని మోదీ ఆరోపణలు

2లో..

## రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రోదనలు.. వేదనలే!

గ్లోబల్ సమ్మిట్ పేరును గోబెల్స్ సమ్మిట్‌గా పెట్టుకుంటే బాగుండేది
మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్
కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై చార్జ్‌షీట్ విడుదల చేసిన బీఆర్ఎస్ పార్టీ




2లో..

## 'ఇండిగో'పై వివరణ
# ఇవ్వాల్సిందే !

న్యూఢిల్లీ : ఇండిగో సంక్షోభంపై రాజ్యసభలో ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రతిపక్షాలు సభ నుండి వాకౌట్ చేశాయి. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టాయి. ఇండిగో అంతర్గత సమస్యల వల్లే ఈ సంక్షోభం తలెత్తిందని, పైలట్ రోస్టర్, క్రూ సిబ్బంది సమస్యల వల్లే విమాన సర్వీసులు రద్దయ్యాయని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు తెలిపారు.ఇండిగో సంక్షోభంపై సోమవారం రాజ్యసభలో ఎంపి ప్రమోద్ తివారీ లేవనెత్తిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'ఇండిగో సంక్షోభాన్ని ప్రభుత్వం తేలిగ్గా తీసుకోవడం లేదు. దీనిపై ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నాం. అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం. మొత్తంగా సమస్యను పరిష్కరించడానికి వెంటనే అప్రమత్తమయ్యాం. ఇండిగో సంక్షోభానికి దాని సిబ్బంది రోస్టరింగ్, అంతర్గత ప్రణాళిక వ్యవస్థలోని సమస్యలే కారణం. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ (ఎఫ్‌డిటిఎల్) నియమాలతో ఎలాంటి సమస్యలూ లేవు. ఈ నెల 1న జరిగిన సమావేశంలోనూ ఇండిగో ఎలాంటి సమస్యనూ లేవనెత్తలేదు. ఈ నెల 2 నుండే సమస్య మొదలైంది. ఇండిగో విమానాల రద్దు, ఆలస్యం కారణంగా లక్షలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులకు కలిగిన ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాం' అని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో టికెట్ ధరలు పెంచకుండా పరిమితి విధించినట్లు కూడా తెలిపారు. టికెట్ ధరలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఇండిగో సంక్షోభం కారణంగా 5,86,700 విమాన టికెట్లు రద్దయ్యాయని తెలిపారు.ఇండిగో సంక్షోభంపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఇచ్చిన సమా ధానంపై ప్రతిపక్ష సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ గందరగోళం కారణంగా సభ మధ్యాహ్నం 2గంటలకు వాయిదా పడింది. మరోవైపు లోక్‌సభలోనూ ఇదే అంశాన్ని ప్రతిపక్షాలు లేవనెత్తాయి. ఇండిగో సమస్యపై ప్రభుత్వం ఏం చేస్తోందో దేశ ప్రజలకు చెప్పాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు ఇండిగో సంక్షోభంపై మంగళవారం ప్రకటన చేస్తారని స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు.లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తరువాత కాంగ్రెస్ ఉప నేత గౌరవ్ గగోరు మాట్లాడుతూ, ఇండిగో సంక్షోభం గురించి పౌర విమానయాన శాఖ వివరించాలన్నారు. డయాలసిస్ పేషెంట్లు, వృద్ధులు సహా పెళ్ళిళ్ళు వంటి అత్యవసర కార్యక్రమాలకు హాజరు కావాల్సిన వారు ఎంతో మంది విమానాశ్రయాల్లో చిక్కుకుపోతున్నారని చెప్పారు. గతంలో ఎన్నడూ ఇటువంటి సంక్షోభాన్ని చూడలేదన్నారు. ఈ రంగంలో రెండు సంస్థలకే ఆధిపత్యం సృష్టించడానికి తీసుకువస్తున్న ఒత్తిళ్ళ వల్లే ఇదంతా జరిగిందని కాంగ్రెస్ విమర్శించింది. ఇప్పుడు విమాన టికెట్ ధరలు టికెట్‌పై రూ.20 వేలు పెరిగినట్లు ఆయన తెలిపారు

## కరుణను ప్రపంచీకరించాలి

మొదటి పేజి తరువాయి

గుర్తుచేశారు.శిఖరాగ్ర సమావేశాల లోగోపై మహాత్మా గాంధీ చిత్రాన్ని ప్రదర్శించినందుకు నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యువ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో అద్భుతాలు చేశారని, విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషిచేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ కోసం చేసిన సాహసోపేతమైన కల ఈ గ్లోబల్ సమ్మిట్‌తో సా ధ్యమవుతుందని చెప్పారు. 20 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేశారని, మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించారన్నారువికసిత్ భారత్ లక్ష్యం దిశగా ఈ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందని, 2047 లోగా 3 ట్రిలియన్ డాల ర్ల ఎకానమీగా తెలంగాణ మారుతుందన్నారు. సంస్కృతి, కళలు టెక్నాలజీ, పరిశ్ర మల హబ్‌గా తెలంగాణ అవతరించబోతున్నదని చెప్పారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూ లన అసాధ్యమని అన్నారని కానీ సమస్యలకు ప్రతి భారతీయుడూ ఒక పరిష్కారం చూపిస్తాడని తాను చెప్పానన్నారు. ఐకమత్యం, శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సా ధ్యం అవుతుందని మనం యావత్ ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా చూస్తామన్నారుభారతీయ విలువకు దోహదపడే వేదికవిదేశీ ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఈ శిఖరాగ్ర సమావేశం కేవ లం పెట్టుబడిదారుల వేదిక మాత్రమే కాద ని, ప్రపంచ శాంతి, సామరస్యం, సహనం, వసుధైవ కుటుంబం.. ప్రపంచం ఒకే కు టుంబం అనే భారతీయ విలువకు దోహదపడే వేదిక అని అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం ఆర్థికంగానే కాకుండా మెరుగైన ప్రపంచాన్ని రూపొందించడంలో కూడా దోహదపడుతుందని సత్యార్థి నొక్కిచెప్పారు.నేడు కుంచించుకుపోతున్న మాన వత్వం, పెరుగుతున్న ఉగ్రవాదం, పెరుగుతున్న విభజనలు, శాంతి, గ్రహానికి ముప్పు లను ఎదుర్కొనేందుకు వినూత్న పరిష్కారాలను కనుగొనాలని కోరారు. కరుణగల రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థలు, సమాజాన్ని నిర్మించాలని ఆయన నాయకులను కోరారు. అది లేకుండా ప్రపంచ సవాళ్లను పరిష్కరించలేమని నొక్కి చెప్పారు. ఇప్పుడు 'కరుణను ప్రపంచీకరించాల్సిన' సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు.

## జెలెన్‌స్కీ శాంతి ప్రణాళికను అంగీకరించడం లేదు : ట్రంప్

ముగిసిన అమెరికా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య చర్చలు

వాషింగ్టన్ : ఉక్రెయిన్ యుద్ధ నివారణ కోసం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళిక ప్రస్తుతానికి అటకెక్కినట్లే కన్పిస్తోంది. రష్యా–ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలకడానికి తాను చేసిన ప్రతిపాదనను ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శాంతి ప్రణాళిక అమలు విషయంలో ముందుకు సాగడానికి జెలెన్‌స్కీ సిద్ధంగా లేరని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు ఫ్లోరిడాలో అమెరికా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య మూడు ఉక్రెయిన్ ప్రతినిధులు తన ప్రతిపాదనపై సానుకూలంగానే స్పందించారని, కానీ జెలెన్‌స్కీ దానిని ఇంకా సమీక్షించలేదని ట్రంప్ విలేకరులకు తెలిపారు.

# తెలంగాణ రైజింగ్‌అన్‌స్టాపబుల్

హైదరాబాద్, టోక్యో 8 డిసెంబర్, తరంగాలు:

కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతున్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 2047కు సరి కొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమిగా ఎదగాలనేదే తమ లక్ష్యమని తెలిపారు. ఫ్యూ చర్ సిటీలో సోమవారం ప్రారంభమైన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'లో ముఖ్య మంత్రి ప్రసంగించారు.2047 నాటికి భారతదేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలం గాణ నుంచి అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నా యని, మంచి సానుకూల వాతావరణం ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని తెలిపారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9 శాతం జనాభా కలి గి ఉందని, దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5% వాటాను అందిస్తున్నామని పేర్కొన్నారుదేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారని, తాము కూడా తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామని వెల్లడించారు. ఇందుకు మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతో స్ఫూర్తిని పొందామని తెలిపారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని, 2014లో సోనియా గాంధీ, ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పాటు కల సాకార మైందని గుర్తు చేశారుభారతదేశంలో యువ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని, వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్–డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించారు. గ్వాంగ్ డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ప్రావిన్స్‌లలోనే అతిపెద్దదని, 20 సంవత్సరాల్లో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులను, వృద్ధి రేటును సాధించారని తెలిపారు. తెలంగాణలో కూడా మేము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని స్పష్టం చేశారు.

అందరికీ ధన్యవాదాలు..

దేశానికి స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న 2047 నాటికి మనమేం సాధించగమో చెప్పాలని నిపుణులను కోరానని, ఆ సమయంలోనే తెలం గాణ రైజింగ్–దార్శనికతకు బీజం పడిందన్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృ తిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటామని, ప్రజల మద్దతు కోరుతామని తెలిపారుభవిష్యత్తు కోసం మన కలలను నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామని, అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామని వెల్లడించారు. ఈ విజన్ రూపొందించడంలో సహయపడిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు ఇక్కడకు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారవ్యాపార వేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను స్పష్టమైన 3 భాగాలుగా విభజించామని, మూడు భాగాలుగా విభజించి ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశించుకున్న రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రం అని స్పష్టం చేశారుఇందుకోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్ నిర్దేశించామని, కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ స్పష్టం చేశారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి మేమెంతో ప్రేరణ పొందామని, ఇప్పుడు మేం ఆ దేశాలతో పోటీ పడాలనుకుంటున్నామని వెల్లడించారు. ఈ తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించడానికి, పెట్టుబడి పెట్టడానికి, తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆకాంక్షించారు.ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు, కానీ ఆ విజన్‌ను సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటే అని, కష్టంగా ఉంటే వెంటనే చేపడుదామని, అసాధ్యం అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని తెలిపారు. ఇవాళ నేను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానని, నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక అన్నారుప్రస్తుతం మీరందరూ మాతో చేరారని, ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామని తెలిపారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా నమ్ముతున్నామని స్పష్టం చేశారు. చివరగా.. తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ అందరూ ఇందులో భాగస్వామలు కావాలని పిలుపునిచ్చారు

# వందేమాతరం స్ఫూర్తితో 2047 వికసిత్ భారత్

న్యూఢిల్లీ, డిసెంబర్ 8: దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వందేమాతర గీతాన్ని ముక్కలు ముక్కలు చేశారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. నాటి ముస్లిం లీగ్‌కు తలొగ్గి నెహ్రూ ఆ పనిచేశారని మండిపడ్డారు. వందేమాతరం అసలు సాహిత్యం ముస్లింలను రెచ్చగొట్టే అవకాశం ఉందని నెహ్రూనే స్వయంగా చెప్పారని వ్యాఖ్యానించారు. నెహ్రూ తీసుకున్న ఆ తరహా నిర్ణయాలే దేశ విభజనకు బీజం వేశాయని అభిప్రాయపడ్డారు వందేమాతర గీతం 150వ ఉత్సవాల వేళ సోమవారం పార్లమెంట్ వేదికగా చర్చ జరిగింది. లోక్‌సభలో సోమవారం ప్రధాని చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ .. 1937లో ముస్లిం లీగ్ నేత మహమ్మద్ అలీ జిన్నా వందేమాతరం గీతంపై వ్యతిరేకత చూపా రని, కాంగ్రెస్ నాడు ముస్లిం లీగ్ వైఖరిని తప్పుబట్టాల్సి ఉండగా ఆ పని చేయలేదని మండిపడ్డారునెహ్రూ నాడు అజాద్ హిం దు ఫౌజ్ అధినేత సుభాష్ చంద్రబోస్‌కు ఓ లేఖ రాశా రని, ఆ లేఖలో వం దేమాతర గీతం ముస్లింలను రెచ్చగొడుతుందేమోనని తాను భావిస్తున్నట్లు నెహ్రూ ఆ లేఖలో పేర్కొన్నారని ప్రధాని తెలిపారు. ఈ క్రమంలోనే నెహ్రూ గీతంలోని మొత్తం చరణాలను యథాతథంగా ఉంచకుండా, కేవలం రెండు చరణాలకే పరిమితం చేశారని ఆరోపించారు. మిగిలిన ఆరు చరణాల్లో హిందూ దేవుళ్ల ప్రస్తావన ఉన్నందునే నెహ్రూ ఆ నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారుఏదేమైనా.. వందేమాతర గీతం స్వతంత్ర్య ఉద్యమంలో పోరాట యోధులకు ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. వందేమాతరం రాసిన 50 ఏళ్లలో భారత్ బ్రిటీష్‌వారి ఏలుబడిలో ఉందని, 100 ఏళ్ల తర్వాత ఎమర్జెన్సీ చీకట్లోనే ఉండిపోయిందని మండిపడ్డారు. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛా మంత్రం కాదని, వేదకాలం నుంచి భరతభూమి గొప్పతనాన్ని తెలియజేస్తుందన్నారు. పరాయి పాలనలో ఉన్న భారతీయుల్లో ఈ గీతం ఎన్నో ఆశలు నింపిందని గుర్తుచేసుకున్నారు. ఎందరో త్యాగాల వల్లే మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారుబంకిం దా కాదు.. బంకిం బాబు !ప్రధానికి టీఎంసీ ఎంపీ సూచవందేమాతరం గీతంపై ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. వందేమాతరం రచయిత బంకించంద్ర ఛటర్జీని ప్రధాని అనేకసార్లు 'బంకిం దాదా' అని పలుమార్లు సంబోధించారు. టీఎంసీ ఎంపీ సౌగత్ రాయ్ ఈక్రమంలో ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకుంటూ.. బంకించంద్ర ఛటర్జీని 'దా' అని సంబోధించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు'సోదరుడు' అని ఎవరినైనా సంబోధించేందుకు బెంగాలీ భాషలో 'దా' అని వాడతారని తెలిపారు. కానీ, ఒక దేశం మెచ్చేస్థాయి రచయితను 'సోదరుడు' అని అర్థం వచ్చేలా సంబోధించడం సరికాదని అభిప్రాయపడ్డారు. 'బంకిం దా' స్థానంలో ఆయన్ను 'బంకిం బాబు' అనవచ్చని సూచించారు. ప్రధాని వెంటనే స్పందిస్తూ.. ఇక నుంచి తాను 'బంకిం బాబు' అనే సంబోధిస్తానని వెల్లడించారు.ముస్లింలీగ్‌కు తలొగ్గి ముక్కలు చేసిన నెహ్రూ వందేమాతర గీతంలోని బోస్‌కు నెహ్రూ లేఖ రాశారు. ఈ క్రమంలోనే గీతాన్ని రెండు చరణాలకు పరిమితం చేశారు. మిగిలిన ఆరు చరణాల్లో హిందూ దేవుళ్ల ప్రస్తావన ఉన్నం దునే నెహ్రూ ఆ నిర్ణయం తీసుకున్నారు. నెహ్రూ తీసుకు న్న ఆ తరహా నిర్ణయాలే దేశ విభజనకు బీజం వేశాయి

## కలిసి పనిచేద్దాం.అభివృద్ధి సాధిద్దాం

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ సర్కారు తీసుకున్న నిర్ణయాలను ప్రశంసించారు. ఎంతో దూరదృష్టితో, ప్రపంచ దేశాల నుంచి వ్యాపారవేత్తలు, నిపుణులను పెద్దసంఖ్యలో సదస్సుకు తీసుకురావడంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ సదస్సు దక్షిణ భారతదేశానికే గర్వకారణమన్నారు. కర్ణాటకతో సమానంగా తెలంగాణలో అభివృద్ధి జరగాలనే ఆకాంక్షతోనే.. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పటికీ హాజరైనట్లు చెప్పారు. "కర్ణాటకతో పోలిస్తే తెలంగాణ చిన్న రాష్ట్రం. హైదరాబాద్‌తో పోలిస్తే బెంగళూరు కూడా పెద్దదే. అయినప్పటికీ మీ దూరదృష్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంది. ప్రస్తుతం కాలిఫోర్నియాలో 15 లక్షల మంది ఐటీ ఉద్యోగులు.. బెంగళూరులో 25 లక్షల మంది పనిచేస్తున్నారు. హైదరాబాద్‌కు కూడా అంతటి సామర్థ్యం ఉంది. బెంగళూరు, హైదరాబాద్ జంటగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నా. ఒకరికొకరం సహకరించుకుంటూ మెరుగైన దేశాన్ని నిర్మిద్దాం. అందుకోసం అత్యంత పారదర్శక విధానాన్ని రూపొందించండి. ఆ విషయంలో మంత్రి శ్రీధర్‌బాబు నాకు హామీ ఇవ్వాలి. బెంగళూరులో ఉన్నట్లే మీకు గొప్ప గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉన్నప్పట్నుంచే తెలంగాణ అన్నిరంగాల్లో పురోగమించింది. ముఖ్యంగా.. దక్షిణాదిలో మనకున్న మానవ వనరుల లభ్యతను ఏ ఇతర దేశం కూడా అందుకోలేదు. భారతదేశంలోని సాంకేతికత గురించి మాట్లాడితే.. బెంగళూరు, హైదరాబాద్ నగరాల గురించి మాట్లాడాల్సిందే. గతంలో రతన్‌టాటాను కలిసి బెంగళూరులో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని అడిగిన సందర్భంలో.. 'మీరు వేగంగా నడవాలనుకుంటే ఒంటరిగా నడవండి. దూరం నడవాలంటే కలిసి నడవండి' అని ఆయన సూచించారు. దానర్థం ఏమిటంటే.. మనమందరం కలిసి పనిచేద్దాం. రెండు నగరాలను గొప్పగా తీర్చిదిద్దుదాం" అని డీకే శివకుమార్ పేర్కొన్నారు.

# రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రోదనలు.. వేదనలే!

హైదరాబాద్, : కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలకు కడగండ్లు, వేదనలు, రోదనలు, రెండేళ్ల మొండి చెయ్యే.. మిగిలిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ జరుపుకోవాల్సింది విజయోత్సవాలు కాదని అపజయోత్సవాలని ఆయన సూచించారు. గ్లోబల్ సమ్మిట్ పేరును గోబెల్స్ సమ్మి ట్‌గా పెట్టుకుంటే బాగుండేదని, దావోస్ పెట్టుబడుల్లో డొల్ల కంపెనీల పెట్టుబడులే ఎక్కువగా ఉన్నాయని చెప్పారుఫ్యూచర్ సిటీలో కూడా ఫేక్ పెట్టుబడులతో జనాలను భ్రమింప చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. ఒక ప్రభుత్వానికి మొదటి రేండేళ్ల సమయం అత్యంత కీలకమని, ప్రభుత్వ విజన్, విధానం, అభివృద్ధి, సం క్షేమంపై ఉన్న శ్రద్ధ ఏంటో తేగతెల్లం అవతోందన్నారు. రేవంత్‌రెడ్డి రెండేళ్ల పాలన చూస్తుంటే మూడే మూడు మాటలని, నిస్సారం, నిష్ఫలం, నిరర్థకమని విమ్మించారురెండేళ్ల కాంగ్రెస్ పా లన వైఫల్యాలపై బీఆర్ఎస్ పార్టీ సోమవారం తెలంగాణ భవన్‌లో చార్జీషీట్ విడుదల చేసిం ది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రజా భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని, ప్రతి రోజూ ప్రజలను కలిసి సమస్యలు వింటానని చెప్పిన రేవంత్‌రెడ్డి .. ఒక్క రోజు బాగోతంగానే ప్రజాదర్బార్ మారిందని మండిపడ్డారుఅభివృద్ధి దారితప్పింది.. సంక్షేమం సన్నగిల్లింది.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి దారితప్పి.. సంక్షేమం సన్నగిల్లిందని హరీశ్‌రావు విమర్శించారు. హామీల అమలు గాలికొదిలి అబద్ధాలు అబండాతోనే సీఎం రేవంత్‌రెడ్డి కాలం వెల్లదీస్తున్నారన్నారు. ప్రజాసంపాదనను కొల్లగొట్టి తమ సొంత సంపాదనపై, సీఎం, మంత్రులు దృష్టి సారించారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని అసెంబ్లీలో మొదటి రోజు చెప్పిన హామీ అమలులో అట్టర్ ఫ్లాప్ అయ్యారని తెలిపారు. హై డ్రా పేరుతో కూల్చి వేతల అరాచాకం, ఏయిర్‌పోర్టు, ఫార్మాసిటీ, మెట్రో రద్దు అని హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడ్డాడని హరీశ్‌రావు విమర్శించారుకాంగ్రెస్ అంటేనే కరప్షన్.. కాంగ్రెస్ అంటేనే కరప్షన్.. కరప్షన్ అంటేనే కాంగ్రెస్ అని హరీశ్‌రావు విమర్శించారు. కలిసి దోచుకుందాం.. కలిసి పంచుకుందాం.. రాష్ట్రా న్ని నంజుకు తిందాం' అనే పాలసీని రాష్ట్రంలో ఈ రెండేళ్లలో విజయవంతంగా అమలవుతోందని అన్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా రకరకాలు టాక్స్‌లతో తమ జేబులు నింపుకునే పనిలో పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ హ యాంలో భవన నిర్మాణాలకు ఆన్‌లైన్ పద్ధతిలో పూర్తి పారదర్శకంగా అనుమతిలిస్తే.. ఇ ప్పుడు స్కయర్ ఫీట్‌కు ఇంత అని ఫిక్స్ టాక్స్ కడితే కానీ అనుమతులు రావడం లేదన్నారు. రాష్ట్రంలో ఆర్ ఆర్ టాక్స్, భట్టి, ఉత్తమ్, పొంగులేటి టాక్స్‌తో పాటు ఎనుముల బ్రదర్స్ టాక్స్ ఇలా ఎవరు పడితే వాళ్లు దోచుకుంపటన్నారని ఆరోపించారు. క్యాబినెట్ సమావేశంలోనే దో చుకోవడంపై చర్చించుకుంటున్నారని, దోచుకున్న దాంట్లో కొంత ఢిల్లీకి కప్పం కడుతున్నా రని, అందుకు కాంగ్రెస్ అధిష్టానం చోద్యం చూస్తోందని ఆరోపించారు. వివిధ స్కాంమ్‌లు, పాలసీలకు పాల్పడుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారుకేసీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలను రద్దు చేశారు.. గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన పథకాలు (ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇతర పథ కాలు) కేసీఆర్ అమలు చేశారని, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యక్తిగత ద్వేషంతో కేసీఆర్ తీసుకొచ్చిన పథకాలు నిలిపివేసి, పేద ప్రజలకు సంక్షేమాన్ని దూరం చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కేసీఆర్ అనవాళ్లు , చరిత్రను చెరిపివేయాలనే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.రేవంత్‌రెడ్డివన్నీ బ్లాక్‌మెయిల్ రాజకీయాలే..రేవంత్‌రెడ్డి తన ఇంటిపేరునే బ్లాక్‌మెయిల్‌గా మార్చుకున్నారని హరీశ్‌రావు దుయ్యబ ట్టారు. కుదిరితే క్యాష్ బ్యాగులు క్వారీ చేయడం, లేదంటే బ్లాక్ మెయిల్‌తో భయపెట్టడం రేవంత్‌రెడ్డి మెయిన్ దందా. సీఎం అయ్యాక కూడా దాన్నే కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. నిరుద్యోగుల బాధలు చెప్పాలంటే రాస్తే రామాయణమంత, చెబితే భారతమంతా ఉంటుందన్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ఐదారువేలే ఇచ్చారని, 61 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని, ఆటో డ్రైవర్ల ప్రాణాలు తీస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారుప్రజాభవన్ వైపు మంత్రులు కూడా చూడటం లేదుప్రగతి భవన్ ముందున్న ఇనుప గ్రిల్స్‌ను తీసేసి.. ఏదో సంకెళ్లు తెంపినట్లు షో చేసిన రేవంత్‌రెడ్డి ప్రజాభవన్‌కు సామన్య ప్రజలు వచ్చి సమస్యలు చెప్పుకోవచ్చని గప్పాలు కొట్టిన బిల్డప్ బాబాయ్ రేవంత్‌రెడ్డి చెప్పిన మొదటి అబద్ధమని హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పుడు కనీసం మంత్రులు కూడా ప్రజాదర్బార్ వైపు చూడటం లేదని, ప్రజా దర్బార్ పక్కనే ఉండే డిప్యూటీ సీఎం భట్టి భవన్ ఇప్పుడు కాంగ్రెస్ నేతల జల్సాలు, విందులు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని హరీష్‌రావు దుయ్యబట్టారు. ఢిల్లీ బాస్‌లకు గెస్ట్‌హౌస్‌గా మారిందని ఆరోపించారు. ా మీద కాలం చేసిన సంతకం కేసీఆర్ అని పేర్కొన్నారు.

# ఇంటింటికీ అభ్యర్థులు!

ఎల్లారెడ్డి, : పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం మొదలైంది. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి మండలంలోనీ 31 గ్రామపంచాయతీలలో నాలుగు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 27 గ్రామపంచాయతీలో సర్పంచ్ స్థానానికి సుమారు 88 మంది నామినేషన్ వేశారు. 377 మంది వార్డ్ మెంబర్ స్థానానికి నామినేషన్ వేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో తాహెరా బేగం తెలిపారుసోమవారం ఉదయం నుంచి అభ్యర్థులకు గుర్తింపులు రావడంతో ప్రింటింగ్ ప్రెస్ ల వద్ద సర్పంచ్ వార్డ్ మెంబర్ల అభ్యర్థులు కుప్పలు కుప్పలుగా తమ గుర్తులు గుర్తింపు పత్రాలను ప్రింటింగ్ ప్రెస్ వద్ద తీసుకొని, గ్రామాల్లోకి,వెళ్లి, ఇంటింటికి తమ గుర్తింపును చూపిస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం మొదలైందిరెండో విడత విడత ఎన్నికలు జరిగే ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట, తాడ్వాయి సదాశివ నగర్ గాంధారి రామారెడ్డి రాజంపేట మండలాల్లో,ఎన్నికల్లో నిలిచిన అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపులు పూర్తి కావడంతో అభ్యర్థులు ప్రచారంపై దృష్టి సారించారు. పలువురు అభ్యర్థులు ముఖాముఖిగా తలపడుతున్నారు. కరపత్రాలు, వాల్ పోస్టర్లతో పనులు ప్రారంభించారుకొందరు తమకు కేటాయించిన గుర్తులతో పాటు తమ ఫొటోలు ఉండే విధంగా భారీ బ్యానర్లు సైతం రెడీ చేసి గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో, కాలనీల వద్ద ఏర్పాటు చేస్తున్నారు.బరిలో నిలిచిన భవితవ్యం, ఓటర్ల చేతిలో,భద్రంగా ఉంది. గెలుపెవరిదోనోనని, ఆసక్తిగా కొనసాగిస్తున్నారు.ఫసోషల్ మీడియాలో విస్తృత ప్రచారం.పంచాయతీ అభ్యర్థులు సోషల్ మీడియాల్లో తమకు కేటాయించిన గుర్తులతో పాటు ఎన్నికల్లో తమను గెలిపిస్తే చేసే పనుల చిట్టాను చక్కర్లు కొట్టిస్తున్నారు. ముఖ్యంగా ఇప్పటికే ఇప్పటికే ఆయా గ్రామాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకుంటున్న వాట్సాప్ గ్రూప్లను ఇందుకు వేదికగా మలచుకొని ఆన్లైన్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కొందరు రీల్స్ సైతం చేస్తూ పంచాయతీల్లో గెలుపు కోసం విభిన్న పంథా అనుసరిస్తుండడంతో పంచాయతీ పోరు రసవత్తరంగా మారిందిపట్టణాలు, నగరాల్లో,ఉన్న తమ పల్లె ప్రజలకు కూడా వాట్సాప్ ద్వారానే తమ గుర్తు, హామీలను పంపుతూ ఓట్లను అభ్యరిస్తూ నయా ట్రెండ్ సృష్టిస్తున్నారు.

# ప్రభుత్వం అండతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం







**పర్వతగిరి మండల పరిధిలో పలు గ్రామాల్లో జోరుగా గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం**

**గ్రామాలు మారాలంటే మార్గం ఒక్కటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి**

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి**

**ప్రతి గ్రామంలో ప్రచారంతో ఓరెత్తిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు**

**అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నాగరాజుకు జన నీరాజనం పడుతున్న అన్ని గ్రామాల ప్రజలు**

**మహిళా, రైతు, పేద వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు**



పర్వతగిరి, డిసెంబర్ 08,తరంగాలు: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని అనంతారం, గోపనపల్లి, వడ్లకొండ, రోళ్ళకల్లు, నారాయణపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకై వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రచారాన్ని నిర్వహించారు.తొలుత గ్రామాల్లోని ప్రజలు డప్పు చప్పుళ్ళు,



కోలాటాలు, డీజే లతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామాల్లో ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.గత రెండు సంవత్సరాలుగా మనం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు.

ఎర్ర'బల్లి' దయాకర్ రావు నీకు సినిమాల మీద ఉన్న సోకు ప్రజల మీద లేకనే ఐదేళ్లు అభివృధి చేయలే మనవరాలి వయస్సు ఉన్న అమ్మాయి మీద ఓడిపోయి చిన్న మెదడు చితికి అన్ని పిచ్చి పిచ్చి మాటలు కూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త ఎర్ర బల్లి' ప్రజలు బుద్ధి చెప్పిన కూడా సిగ్గు లేకుండా ఇంకా మా సీఎం రేవంత్ రెడ్డి మీద పిచ్చి కూతలు చూస్తున్నాము మేము కాదు ప్రజలే నీ నాలుక చీరేస్తారు. మనవరాలి వయస్సు ఉన్న అమ్మాయి మీద ఓడిపోయి చిన్న మెదడు చితికి అన్ని పిచ్చి పిచ్చి మాటలు కూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త ఎర్ర బల్లి'ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల అనంతారం గ్రామ సర్పంచ్ గొర్రె లక్ష్మి - దేవేందర్, గోపనపల్లి గ్రామ సర్పంచ్ నాంపల్లి విజయ - అశోక్, వడ్లకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బిక్కు స్వర్ణలత- అనిల్ కుమార్, రోళ్ళకల్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూనావత్ దేవి - మాంగ్యా, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మూడు జంపా నాయక్ గుర్తులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# మహిళా విద్యార్థుల భద్రతకు బలమైన వ్యవస్థలు ఏర్పాటు చేయాలి



**బేటీ బచావోబేటీ పడావో అంటూ ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బాలికల భద్రత విషయంలో ఏం చేస్తుంది ?**

**దళిత మహిళా స్కాలర్‌పై జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి**

**విశ్వవిద్యాలయల్లో డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరుగుతుంది**

**ఈ ప్రమాదకర ధోరణిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి**

**దళిత విద్యార్థిని పై జరిగిన అవమానకర ఘటనపై లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

న్యూఢిల్లీ, డిసెంబర్ 08,తరంగాలు : బేటీ బచావోబేటీ పడావో అంటూ ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బాలికల భద్రత విషయంలో ఏం చేస్తుందంటూ వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోకసభలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల ఒడిశాకు చెందిన ఒక దళిత మహిళా, తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలో బీఈడీ చదువుతున్న విద్యార్థినిని అవమానకరంగా వేధింపులకు గురిచేయడంతో ఆమె చదువు మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎంపీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ఈ విషయాన్ని ప్రశ్నోత్తరాల సమయంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య లేవనెత్తారు. దేశంలోని విద్యాసంస్థల్లో బాలికలు, మహిళా విద్యార్థులపై ఇలాంటి ఘటనలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బేటీ పడావో అన్న నినాదం పాఠశాల గోడలకే పరిమితమా? విద్యాలయాల్లో సమస్యలు ఎదుర్కొంటున్న యువతులకు రక్షణ ఎక్కడ? అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కేంద్రాన్ని ప్రశ్నించారు. దేశంలో విద్యా సంస్థల్లో మహిళల భద్రతను కాపాడే వ్యవస్థలు ఎంత వరకు పనిచేస్తున్నాయో తెలియజేయాలన్నారు.అంతేకాకుండా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మరో ముఖ్య అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ రాష్ట్రాల్లో, ప్రత్యేకించి విశ్వవిద్యాలయల్లో డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరుగుతున్నదని ఎంపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ఈ ప్రమాదకర ధోరణిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అయితే ఎంపీ డా. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇవ్వకుండా ముందుకు సాగిపోవడంతో, డా. కావ్యతో పాటు పలువురు సభ్యులు "న్యాయం చేయాలి%"% జవాబు ఇవ్వాలి" అని డిమాండ్ చేస్తూ సభలో నిరసన వ్యక్తం చేశారు.దళిత మహిళా స్కాలర్‌పై జరిగిన ఘటనపై ప్రభుత్వం స్పందించాలని, మహిళా విద్యార్థుల భద్రతకు బలమైన వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేసారు

## ఇంటింటి ప్రచారంలో
# డాక్టర్ వన్నాల వెంకట రమణ

**బీజేపీ అభ్యర్థి కుడికల శ్రీధర్ ను గెలిపించి**
**గ్రామ అభివృద్ధికి బాటలు వేయండి**



పర్వతగిరి, డిసెంబర్ 08,తరంగాలు: పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామంలో బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుడికల శ్రీధర్ గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచారంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరుగుతూ మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఓటు అభ్యర్థించారు. గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మీ గ్రామ ముద్దుబిడ్డ కుడికాల శ్రీధర్ ను గెలిపించి,గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలకు కోరారు.వారి వెంట మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి,బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి

రంగం 12.20 శాతం, సేవల రంగం 11.30 శాతం, గ్రాస్ వాల్యూ యాడెడ్ వృద్ధి నమోదైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 17.11 శాతం జిఎస్‌డిపి వృద్ధి లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలన అందించే విధంగా పనిచేస్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు విధ్వంసం చేసిన వ్యవస్థలను గాడిలో పెట్టి రాష్ట్రాన్ని పున ర్నిర్మిస్తున్నామని వెల్లడించారు. ప్రతి త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో సాధిస్తున్న రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. మూలధన వ్యయం చేయకపోవటంతో గతంలో ఎక్కడా ప్రాజెక్టులు ముందుకు వెళ్లలేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని ముందుకు తీసుకెళ్లగలిగామన్నారు. వారసత్వంగా అప్పులతో పాటు 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఇచ్చి వెళ్లారని చెప్పారు. జనవరి ఒకటి నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.

### వరి సాగు తగ్గించాలి

రైతులు వరి పంటను తగ్గించి ఇతర పంటలు సాగుచేసే విధంగా ఆలోచన చేయాలని చంద్రబాబు చెప్పారు. అంతా వరి పండిస్తే రాబోయే రోజుల్లో దానిని కొనేవాళ్లు ఉండరని తెలిపారు. తాను రైస్ తినడం లేదని చెప్పారు. రైస్ తింటే మధుమేహ వ్యాధి

# ఎపి బ్రాండ్ పునరుద్ధరించాం

వస్తుందన్నారు. ప్రజల వినియోగానికి అనుగుణంగా పంటల మార్పిడి చేయాలన్నారు. ప్రజలు తినే పంటను పండించకపోతే అమ్ముడుపోవని, ప్రభుత్వం మాత్రం కొనుగోలు చేసి ఏం చేస్తుందని వ్యాఖ్యానించారు. ఉద్యాన, ఆక్వా కల్చర్ రంగాలను కూడా మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సమీకృత వ్యవసాయం ఇప్పుడు కీలకమైన అంశంగా మారింద న్నారు. బిల్‌గేట్స్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో అగ్రిటెక్ అమలు చేస్తున్నామని చెప్పారు.

### ఇండిగో సమస్య కేంద్ర ప్రభుత్వ పరిధి

ఇండిగో విమానయాన సంస్థ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చూసుకుంటోందని, దీనిని తాను సూపర్‌వైజ్ చేయడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విమానయానశాఖ మంత్రి తమ పార్టీ ఎంపి అయినా పార్లమెంట్‌కు, ప్రధాన మంత్రికి జవాబుదారీగా ఉంటారని చెప్పారు. కేంద్ర మంత్రి పనితీరు ప్రధాన మంత్రి పరిధిలో ఉంటుందని, తాను జోక్యం చేసుకోలేనని చెప్పారు. తన మంత్రివర్గానికి తాను బాధ్యుడిగా ఉంటానని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలను ఇండిగో పాటించలేకపోయిందన్నారు. ఇండిగో సమస్య టిడిపి ఎంపి వల్లే వచ్చిందని వైసిపి చేస్తున్న ఆరోపణలు ఎలా చూస్తారని విలేకరులు.. చంద్రబాబును ప్రశ్నించగా.. వైసిపి తలా తోకలేని పార్టీ అని ఆయన విమర్శించారు. ప్రతి అంశంలోనూ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హైద రాబాద్ నుంచి మద్యం సేవిస్తూ వచ్చి ప్రమాదంలో పాస్టర్ మరణించిన ఘటనను కూడా హత్య కింద చిత్రీకరించే ప్రయత్నం చేశారని తెలిపారు.

### పెంచలయ్య కుటుంబానికి సాయం చేస్తాం

నెల్లూరు జిల్లాలో గంజాయి మూకల చేతుల్లో హత్యకు గురైన పెంచలయ్య కుటుంబానికి సాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని రాజకీయ పార్టీలు బంద్ నిర్వహించాయని, కుటుంబానికి ప్రభుత్వం నుంచి సాయం అందిస్తారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు పరిశీలించి సాయం చేస్తామని చంద్రబాబు చెప్పారు. నెల్లూరు జిల్లాలో లేడీ డాన్లు పెరిగారని, గంజాయి అమ్మించడంతో పాటు హత్యలు చేయిస్తున్నారని అన్నారు.

# ప్రతి ఆలోచన భావితరాల కోసమే

హైదరాబాద్,: భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దానిని నిర్మించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. మేం వేసే ప్రతి అడుగు... చేసే ఆలోచన భావితరాల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా రేపటి తెలంగాణ కోసమే అని వివరించా రు. ఫీనిక్స్ పక్షి స్ఫూర్తితో ఇన్నోవేషన్, హ్యూమ న్ క్యాపిటల్, సస్టైనబులిటీ, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్‌గా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే తెలంగాణ రైజింగ్‌కు శ్రీకారం చుట్టామన్నా రుప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎదురవు తున్న ఎకనామిక్ రీ అలైన్మెం ట్స్, టెక్నలాజికల్ డిస్రప్షన్, క్లైమేట్ అన్సెర్టైనిటీ లాంటి సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నామన్నారు. ఈ ప్రయాణంలో వేసిన తొలి అడుగు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 అని అన్నారు. భౌగోళిక విస్తీర్ణం, జనాభాలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చిన్నదే అయినా దేశ జీడీపీలో మాత్రం 5 శాతం వాటాను కలిగి ఉందన్నారు2024-2025లో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.1 శాతం కాగా, జాతీయ సగటు 9.9 శాతంగా నమోదు అయ్యిందన్నారు

# పంచాయతీలో కాంగ్రెస్‌కు.. బీసీ కోటా భయం

మొదటి పేజి తరువాయి

న్యాయస్థానాలు తేల్చి చెప్పడంతో.. పాత రిజర్వేషన్లతో సర్కార్ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నది. దీంతో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా క్షేత్ర స్థాయిలోకి వెళుతున్న అధికార పార్టీ నాయకులను బీసీ రిజర్వేషన్లపై ప్రశ్నిస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే పంచాయతీ ఎన్నికలు వెళ్లాలని బీసీ సంఘాల నాయకులు మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నాయి. అయితే గ్రామాల్లో పాలవర్గం లేకపో వడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు దాదాపు రూ. 3 వేల కోట్ల వరకు నిలిచిపోయాయని, మార్చిలోపు గ్రామాలకు ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వెనక్కిపోతాయని, అందుకే ఎన్నికలు నిర్వహించాల్సి వస్తోందని ప్రభుత్వం చెబుతోంది. డ్యామేజ్ మాటేమిటి..?పార్టీల గుర్తులతో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీ సీ, మున్సిపాలిటి, కార్పోరేషన్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వకపోతే.. కాంగ్రెస్ పార్టీ చాలా డ్యామేజ్ అవుతుందనే భయం ఆ పార్టీ నాయకులను వెంటాడుతోంది. పంచాయతీ ఎన్నికల్లో నిధుల పేరుతో తప్పించుకు న్నా.. భవిష్యత్‌లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం తప్పించుకోవడానికి ఏమాత్రం అవకాశం ఉండదని చెబుతున్నారు.50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే చేయాల్సి ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు కేంద్ర ప్రభుత్వం సహకరించ కుంటే.. మళ్లీ పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అయితే కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే బీసీ సంఘాలు మాత్రం చట్టపరంగా బీసీలకు రిజర్వేషన్లు కావాలని..? పార్టీ పరంగా ఇస్తామంటే ఒప్పుకునేది లేదని తేగేసి చెబుతున్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కు ముందు నుయ్యి.. వెనుక గొయ్యిగా మారిందని, ఈ రిజర్వేషన్ల విషయంలో కేంద్రం సహకరించకుంటే కాంగ్రెస్ తెలంగాణలో మరోసారి గడ్డు పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందనే చర్చ బలంగా జరుగుతోంది.

# పెండింగ్ ఫీజు బకాయిలను చెల్లించాలి

ముషీరాబాద్, : పెండింగ్లో ఉన్న రూ. 10 వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమా డుతు న్నదని మాజీమంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తక్షణమే ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరిం చారుతెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రూ. 10 వేల కోట్ల విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 17న ఖమ్మం నుండి హైదరాబాద్ సెం ట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త చేపట్టిన 250 కిలోమీటర్ల మహా పాదయాత్ర హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా ముగింపు కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ముందు గా వై జంక్షన్ చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహించి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారుఈ సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్లు నిధులు ఖర్చు చేసి సమ్మిట్లు, అందాల పోటీలు నిర్వహిస్తుంది తప్ప విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు మా త్రం చెల్లించడం లేదని ఆయన మండిపడ్డారు. కాలేజీ యజమాన్యాలను ప్రభుత్వం బెదిరింపులకు గురి చేస్తూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రేస్ మార్కులు కలపాలంటే యజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని మండిపడ్డారువిద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు కోసం భూములు, బంగారాన్ని అమ్ముకొని ఫీజులు కడుతుంటే ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ మాట్లాడుతూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్‌కు ఎక్కే విధంగా డ్రోన్లు వద్దు విద్యార్థులకు టాయిలెట్లు, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారుహైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ బీసీ విద్యార్థి నేత రాకేష్ దత్త మాట్లాడుతూ... ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుకై ఖమ్మం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ విద్యార్థి సంఘం రామకృష్ణ, విద్యార్థి సంఘాల నేతలు, గోనే శ్రీశ్రీ, పవన్ రాజేష్, వినయ్, జయంత్ యాదవ్ పాల్గొన్నారు.

# భూక్య రామ్ తండలో కాంగ్రెస్ ప్రచారం

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**
**కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం**
**స్థానిక సంస్థలలో కాంగ్రెస్ నీ గెలిపించండి గ్రామాల అభివృద్ధి చేసుకోండి**
**ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి**



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్. 08,తరంగాలు:కేసముద్రం మండలంలోని భూక్య రామ్ తండలో అవసలి తండా లో ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచి అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జాటోత్ సోమి గెలుపు కోసం అభ్యర్థితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి తమ ఉంగరం గుర్తుకు ఓటేయాల్సిందిగా అభ్యర్థించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున గ్రామంలో కూడా పార్టీ బలపరిచిన అభ్యర్థి సర్పంచిగా ఉంటే అభివృద్ధి పనులకు నిధులు ఎక్కువగా సాధించుకొని అభివృద్ధి చేయొచ్చని మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జాటోత్ సోమి ఉంగరం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తండ ప్రజలను ఓటర్ల ను కోరారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలు ఎక్కువగా పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ ప్రచారంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ రమేష్, జాటోత్. సుందర్, తౌనుగూరు భద్రయ్య, శ్రీను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



# అనంతారం చెరువులో ఈతకు వెళ్లిన విద్యార్థి మృతి

**మూడు రోజుల ఉత్కంఠకు తెరపడిన విషాదాంతం.**



మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. %ా%8, తరంగాలు:మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి అనంతారం చెరువులో మూడు రోజుల క్రితం గల్లంతైన పాలిటెక్నిక్ విద్యార్థి భూక్యా సాయికిరణ్ మృతదేహం చివరకు శుక్రవారం ఉదయం వెలికితీయబడింది. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు, స్థానిక పోలీసులు చేసిన నిరంతర శోధన చర్యలు చివరకు ఫలించగా, యువకుడి మరణం కుటుంబ సభ్యులు, గ్రామస్తులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది.చెరువు అడుగున విస్తరించిన ఒండ్రుమట్టి, చెట్ల తీగలు శోధన చర్యలను క్లిష్టతరం చేశాయి. వీటి మధ్య చిక్కుకున్న సాయికిరణ్ మృతదేహం ఉపరితలానికి రాకపోవడంతో ఆపరేషన్ మరింత సవాలుగా మారింది.

**ఎస్పీ శబరీష్ స్వయంగా మానిటరింగ్**

ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ స్వయంగా ఘటనాస్థలానికి విచ్చేసి గాలింపు చర్యలను పర్యవేక్షించారు. ఆపరేషన్‌ను వేగవంతం చేయాలని సూచనలు చేస్తూ, అవసరమైన వనరులను తక్షణమే వినియోగించాలని ఆదేశించారు.

**మూడురోజుల ఆపరేషన్‌కు నేతృత్వం వహించిన అధికారులు**

డిఎస్పీ తిరుపతిరావు, రూరల్ సిఐ సర్వయ్య ఆధ్వర్యంలో పోలీసులు మూడు రోజుల పాటు చెరువును జల్లెడ పట్టారు. పగలు%-%రాత్రి శోధన కొనసాగించిన పోలీసులు ఒక్క క్షణం కూడా వెనుతిరగకుండా ఆపరేషన్‌లో నిమగ్నమయ్యారు.

**ఎన్‌డిఆర్‌ఎఫ్ డైవర్స్ నుండి**
**గంటలపాటు నీటిమధ్య పోరాటం**

ఎన్‌డిఆర్‌ఎఫ్ డైవర్స్ ఆక్సిజన్ సహాయంతో నీటి లోతుల్లో అనేక గంటలపాటు శోధించారు. తీవ్ర కృషి అనంతరం వారు చెరువు అడుగున చిక్కుకున్న సాయికిరణ్ మృతదేహాన్ని గుర్తించి జాగ్రత్తగాపైకి తెచ్చారు. ఆ క్షణం అక్కడ ఉన్న వారందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.

**గ్రామాన్ని కప్పేసిన శోకం**

సాయికిరణ్ మరణవార్త స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పాలిటెక్నిక్ విద్యార్థిగా భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న యువకుడి జీవితం ఇలానే ముగిసిపోవడం కుటుంబ సభ్యులను మరింత కలచివేసింది



**మహానగరపాలక సంస్థ**
**కమిషనర్ ని కలిసి వినతి పత్రం అందించిన రంగలీలా**

## మైదానం వాకర్స్ అసోసియేషన్



వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 8,(తరంగాలు):సోమవారం రోజు రంగలీలా మైదానం గ్రౌండ్ లో రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ భాయ్ ని కలిసి రంగలీలా మైదానం అభివృద్ధి పనులపై వినతిపత్రం అందించిన రంగలీలా మైదానం వాకర్స్ అసోసియేషన్ కమీషనర్ ని కోరిన అభివృద్ధి పనులు ఓపెన్ జీమ్,వాకింగ్ ట్రాక్ టాయిలెట్స్,లైటింగ్ సిస్టంలో తో పాటు ఇంకా అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి సహకరించవలసిందిగా రంగీలా మైదానం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరారు.కమీషనర్ ని కలిసిన వారిలో అధ్యక్షులు బొమ్మల అంబేద్కర్,గౌరవ అధ్యక్షులు మేడిది మధుసూదన్,సలహాదారులు కస్తూరి రాజు,ఉపాధ్యక్షులు కడారి కుమార్,కార్యదర్శి దేవర రాజేందర్ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించండి..

**ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి**



పాలేరు ఆర్సీ, డిసెంబర్ 8 (తరంగాలు) : ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరిగేందుకు నాయకులు, అభ్యర్థులు సహకరించాలని ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి కోరారు. సోమవారం మండలకేంద్రంలో పలు రాజకీయ నాయకులు, పోటీలో నిలిచిన అభ్యర్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఇందుకు పోటీ చేసే అభ్యర్థులే బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎన్నికల నిబంధనలకు లోబడి, అధికారులు పోలీసు వ్యవస్థ పని చేస్తుందని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో పోలీస్ శాఖ సమావేశాలు ఏర్పాటు చేసిందని, ఎన్నికల్లో ఓటమి గెలుపులు సహజం, ఒకసారి ఓడిన వ్యక్తి మరోసారి గెలిచిన సందర్భాలు చాలా ఉన్నాయి, గెలిచిన వ్యక్తి మళ్ళీ ఓడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. వీటిని పరిగణలోకి తీసుకొని నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ..ఇప్పటికే గ్రామాల్లో బైండోవర్ కేసులు జరిగాయని, కావాలని గొడవలు సృష్టించిన ప్రేరేపించిన సహించేది లేదని, ఎన్నికలు ప్రతి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ..పోటీ అనేది కేవలం ఎన్నికల వరకే అన్నారు. గెలుపు, ఓటములు సహజం. ఘర్షణలకు గొడవలకు తావు ఇవ్వకుండా ఎన్నికలకు సహకరించాలని కోరారు. పోలింగ్ బూతుల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది, మండలంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న గ్రామపంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

వెల్దండ : ప్రశాంత వాతవారణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి అధికారులకు సూచించారు. సోమవారం వెల్దండ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ తీరును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో మూడు విడతలుగా జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలను ఓటర్లు స్వేచ్ఛాయుత వాతవారణంలో ఓటు వేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాజ్యలక్ష్మి వెంట ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, నోడల్ అధికారి సీతారామ్, ఎంపీవో లక్ష్మణ్ రాథోడ్, పర్యవేక్షకుడు మోహన్‌లాల్ తదితరులు ఉన్నారు

## స్థానిక సంస్థలలో కాంగ్రెస్ గెలిపించాలి గ్రామాల అభివృద్ధి చేసుకుందాం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8, తరంగాలు: స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఎమ్మెల్యే మురళి నాయక్ , డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా కొనసాగుతుంది. సోమవారం నెల్లికుదురు మండలంలో వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే మరియు డిసిసి అధ్యక్షురాలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పల్లెల్లో అభివృద్ధి జరగలేదని కేవలం గత నాయకుల జేబులు నింపుకున్నారు. కానీ అభివృద్ధి చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పే పార్టీ కాదని కాంగ్రెస్ పార్టీ కేవలం చేతల పార్టీ అని అన్నారు.నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని కోరారు..సర్పంచ్ లను భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను గెలిపించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.10 ఏళ్ల పాలనలో ఒక్క. రేషన్ కార్డు ఇయ్యకుండా ఒక్కరికి అయిన సన్న బియ్యం బువ్వ పెట్టకుండా ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక విలువలు లేవని అన్నారు.రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత విద్య ,వైద్యంకి పెద్ద పీట వేశారు.ప్రజా ప్రభుత్వంలో పేదలకు అన్ని విధాలుగా అందుకుంటుంది పేదల సంక్షేమ కోసం అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తు అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న మన ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



**ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న**

## ప్రైవేట్ వ్యక్తుల నుండి కపాడాలి

**ఆర్ఎస్ నగర్ ప్రజలు**



వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 8,(తరంగాలు)ఆఖిల వరంగల్ మండలం 43వ డివిజన్ జక్కలొద్ది రామ సురేందర్ నగర్ గుడిసెలకు ఆనుకుని ఉన్నటువంటి సర్వే నెంబర్ 108/2/1 గల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేసి పెన్సింగ్ వేసుకుంటున్నారు ఆ భూమిని రామ సురేందర్ నగర్ ప్రజలు గుర్తించి వారి దగ్గరికి వెళ్లి ఫెన్సింగ్ ఆపమని వారు మాట్లాడుతూ కబ్జాదారులు వేస్తున్నటువంటి ఫెన్సింగ్ భూమిని ఖిల వరంగల్ మండలం తహసిల్దార్ వచ్చి కబ్జాదారులపై తక్షణమే చేర్య తీసుకొని సర్వే చేయించి ఈ భూమిని కాపడవలసిందిగా రామ సురేందర్ నగర్ ప్రజలు కోరుతున్నారు.

# చలి ప్రభావం నుండి నారుమళ్లను సంరక్షించుకోవాలి

**కూసుమంచి మండల ఏవో రామడుగు వాణి**



పాలేరు ఆర్సీ,08 డిసెంబర్ ( తరంగాలు) : చలి ప్రభావంనుంచి రైతులు యాసంగి వరి నారుమళ్లను కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి కోరారు. సోమవారం గట్టుసింగారం గ్రామంలో వరి నారుమళ్లను ఆమె సందర్శించి రైతులకు పలు సలహాలు, సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. యాసంగిలో చలి ప్రభావం వలన నారుమడులలో నారు సరిగా ఎదగకపోవడం ఆకులు పసుపు ఎరుపు రంగుకు మారడం, అక్కడక్కడ నారు చనిపోవడం వంటివి జరుగుతుంటాయనీ, కావున రైతులు యాసంగిలో కొన్ని మెలకువలను పాటించి నారుమడిని సంరక్షించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళలో నారుమడిలోని నీటిని తీసేసి ఉదయం వెచ్చని నీటిని పెడుతుండాలని, చలితీవ్రత అధికంగా ఉన్న రోజుల్లో నారుమడి చుట్టు ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలను అమర్చి పలుచటి ప్లాస్టిక్ షీట్ ను లేదా కల్లాలపై కప్పే పట్టాలను కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలని సూచించారు. యాసంగిలో జింకు లోపం కూడా ఉండే అవకాశం ఉన్నందున జింకు సల్ఫేటు లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని, నారుమడి ఆరోగ్యంగా పెరగడానికి యూరియ వాడేటప్పుడు ఒక కిలో యూరియాకి రెండు గ్రాముల కార్బెండజం, మాన్కొజెబ్ మందులు కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ముఖ్యంగా కాండం తొలిచే పురుగు బారిన పడకుండా ఉండడానికి ఎకరానికి సరిపడా నారుమడికి ఒక కిలో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు తప్పనిసరిగా వినియోగించాలని, మరల నాట్లు వేసిన 15 నుండి 20 రోజుల సమయంలో ఎకరానికి 10 కేజీల చొప్పున కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను తప్పనిసరిగా వాడటం వల్ల కాండం తొలిచుపురుగును సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. చలి తీవ్రత అధికమైనప్పుడు అగ్గి తెగులు ఆశించే అవకాశం కూడా ఉన్నందున ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజోల్ మందును లీటర్ నీటికి 0.6 గ్రాములను కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ విధమైన సస్యరక్షణ చర్యలను పాటించడం వల్ల చలి తీవ్రత నుండి వరి నారుమడిని సంరక్షించుకోవచ్చని రైతులకు తెలియజేశారు. అనంతరం పెసర విత్తనాలను చల్లుతున్న వ్యవసాయ క్షేత్రాన్ని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ, రైతులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి ఎస్ హెచ్ విఆర్ పురస్కార్ కు ప్రభుత్వ ఉన్నత పాఠశాల



పర్వతగిరి,తరంగాలు(డిసెంబర్ 8): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్ని సౌకర్యాలను కలిగి ఉండడం వల్ల హరిత స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ జిల్లాస్థాయిలో ఎనిమిది పాఠశాలలో ఒకటిగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీకి ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ,బాల బాలికల టాయిలెట్స్ పరిశుభ్రత,అమ్మాయిల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించడం,పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడం వల్ల పాఠశాల రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడానికి దోహద పడిందని అన్నారు. జిల్లా విద్యాశాఖ ప్రకటించిన ఎనమిది పాఠశాలలలో పర్వతగిరి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మరియు యుపిఎస్ రోల్లకల్లు పాఠశాలలు రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందాలను ఆయన అభినందించారు.

# స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత కాంగ్రెస్‌కు లేదు

**- ఊసరవెల్లి లాగా రంగులు మార్చే వ్యక్తి కడియం శ్రీహరి- బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలిపిస్తే నా సొంత హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందిస్తా- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**






జఫర్‌గడ్ ప్రతినిధి, డిసెంబర్ 8,(తరంగాలు):ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ కు స్థానిక ఎన్నికలలో ఓట్లు అడిగే అర్హత లేదని జనగామ ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, రాకేష్ రెడ్డి అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం సాగరం, కూనూర్ గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం, ఆడపిల్లలకి స్కూటీ, పెన్షన్ పెంపు, ప్రతి మహిళకు 2000 రూపాయలు మొదలైన హామీలేవని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కడియం శ్రీహరి టిఆర్ఎస్ పార్టీలో గెలిచి స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటని ఊసరవెల్లి లాగా రంగులు మార్చే వ్యక్తి అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉండే వ్యక్తి కడియం శ్రీహరిని అన్నారు. టిఆర్ఎస్ హయాంలో సాగరం గ్రామానికి నిధులు ఇచ్చి అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే నా సొంత హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. మండల కేంద్రంలోని సాగరం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన తాటికాయల అనసూర్య ఉంగరం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జి మహేందర్ రెడ్డి, కన్వీనర్ శంకర్, మాజీ సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి,యూనివర్సిటీ నాయకులు, గ్రామవాసి విజయ్ పిన్నింటి, గ్రామ శాఖ నాయకులు రాజేశ్వర్ రావు, నాగరాజు, తీగల రాజు, పిన్నింటి నితిన్, సిరికొండ సాంబరాజు, తిడుగు గ్రామ శాఖ అధ్యక్షులు నల్లతీగల రవి, హిమ్మత్ నగర్ సర్పంచ్ అభ్యర్థి ఉమ, ప్రజలు, యువత, పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు



# జాతీయస్థాయి కరాటేలో ప్రతిభ కనబరిచిన విస్డం చిన్నారులు

పర్వతగిరి,తరంగాలు(డిసెంబర్ 8): సుమన్ షోటోకన్ స్పోర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఖమ్మం జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో మండల కేంద్రంలోని విస్డం పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ ఘడ్,మహారాష్ట్ర నుండి విద్యార్థులు హాజరు కాగా,అకాడమీ చైర్మన్, సినీ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెడల్స్,సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. జాతీయస్థాయి పోటీలలో విస్డం పాఠశాల నుండి పది మంది స్వర్ణ పథకం,తొమ్మిది మంది రజత పథకం, ఆరుగురు కాంస్య పథకం సాధించారు. విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ మరియు డైరెక్టర్లు శ్రీనివాస్,సుధాకర్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దృఢమైన శరీరంలో దృఢమైన మనసు ఉంటుందని అన్న మహనీయుడు వివేకానంద మాటలను విద్యార్థులకు గుర్తు చేస్తూ,విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణ పెంచడానికి, ఆత్మస్థైర్యంగా నిలబడడానికి, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండడానికి కరాటే దోహదపడుతుందని,కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు పాఠశాలలో కరాటే నేర్పిస్తూ,వారిని జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కృషి చేస్తున్నామని అన్నారు. కరాటే పోటీలలో విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దిన కరాటే మాస్టర్ చిన్నాల కుమార్ ను పాఠశాల మేనేజ్మెంట్ ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు








## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన ఏసీపీ నర్సయ్య




జఫర్గడ్ ప్రతినిధి,డిసెంబర్ 8, (తరంగాలు): సైబర్ నేరాలపై విద్యార్థులకు అవ గాహన కలిగి ఉండాలని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, సీఐ శ్రీనివాస రావు అన్నారు.టి జి యస్ డబ్ల్యూ ఆర్ యస్ విద్యార్థులకు మంగళవారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లా డుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నా యన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నేరాలు, బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ ఇటీ వల సైబర్‌నేరాలు అధిక మయ్యాయని, వాటిని అరికట్టేందుకు ప్రజలు సహకరిం చాలన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఓటీపీలు చెప్పరాదన్నారు. బాలికలపై అత్యాచారాలకు పాల్పడటం, బాల్య వివాహాల చేయడం, వారిని ప్రోత్సహించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ వర లక్ష్మి,యస్ ఐ. బి. రామారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మానవ హక్కుల కౌన్సిల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సోమన్న



జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 8,(తరంగాలు): జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ (ఎన్ జీ ఓ సంస్థ) జనగామ జిల్లా నిర్వహణ కార్యదర్శిగా జఫర్ గడ్ మండల కేంద్రానికి చెందిన దాంశెట్టి సోమన్న నియమితులైనట్లు కౌన్సిల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ ,కౌన్సిల్ సెక్యూరిటి వింగ్ ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా సోమన్న మాట్లాడు చూతనను ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించడంపై సంతోషాన్ని వ్యక్తపరుస్తూ , పేదల హక్కుల కోసం,వరకట్నం వంటి సాంఘీక దురాచారాలపై, బాలకార్మికుల హక్కులు తదితర అంశాలపై ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలను నిర్వహాంచడమే .పలువురి హర్షం జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న దాంశెట్టి సోమన్న జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జనగాం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియామకంపైమండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంచూరి యుగందర్ ,కోశాధికారి ఇమ్మడి అశోక్ , జోనల్ చైర్మన్ గందెసోమన్న,జిల్లా సేవాదళ్ కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమార్ ,జిల్లా నాయకులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేసార

## శాంతి భద్రతలకు ఎన్నికలలో ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దు



జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 7,(తరంగాలు): వర్ధన్నపేట ఏసీపీ,సీఐ జఫర్‌గఢ్ మండలాన్ని కేంద్రాన్ని సందర్శించి, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించాలని ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మోడల్ కోడ్ కండక్ట్ - ఎంసీసీ గురించి వివరించాము, అలాగే మైక్‌లు, వాహన అనుమతులు, ర్యాలీలు, సమావేశాలు, ప్రచార కార్యకలాపాలకు అవసరమైన అనుమతుల గురించి వారికి సూచించారు.

# రాజకీయ నాయకుడా...ఫీల్డ్ అసిస్టెంటా..?

**గ్రామ సర్పంచ్, 4వ వార్డు సభ్యుడి లడోర్ పోస్టర్ పై ప్రచురణకర్తగా పేరు నమోదు**

**ప్రభుత్వ సెక్టార్లో పనిచేస్తూ రాజకీయ ప్రచారం చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను తక్షణమే తొలగించాలంటున్న ప్రజలు**

**ఫీల్డ్ అసిస్టెంట్ వసుకుల రామారావుపై ఎంపీడీవో, ఏపీవో, తహసీల్దారులకు ఫిర్యాదు**



పాలేరు ఆర్సీ,08 డిసెంబర్ ( తరంగాలు) : మండలంలోని తురకగూడెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వసుకుల రామారావు గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓ రాజకీయ పార్టీ తరఫున ప్రచారం చేస్తూ ఇంకా కాస్త ముందుకెళ్తూ తన పేరును గ్రామ సర్పంచ్, నాలుగో వార్డు సభ్యుల డోర్ పోస్టర్ పై ప్రచురణకర్తగా సైతం పేరుతో డోర్ పోస్టర్లు అంటించడం తుర్కగూడెం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఏ రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రభుత్వ సెక్టార్ లో ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉద్యోగంచేస్తున్న రామారావు ఓ రాజకీయ పార్టీ తరఫున పనిచేయటమేమిటని అనేకమంది ప్రజల్లో నుండి విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం పలువురు గ్రామస్తులు ఫీల్డ్ అసిస్టెంట్ రామారావును తొలగించాలని లేదా అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అతను ఫీల్డ్ అసిస్టెంటా..? లేక రాజకీయ పార్టీ కార్యకర్తనా..?..ఏదో ఒకటి త్వరగా తేల్చాలని లేనిపక్షంలో తాము కూసుమంచి మండల కేంద్రంలో ఈ ఎన్నికలు ప్రారంభం కాకముందే వందలాదిమందితో కదిలి ఆందోళన చేస్తామని కూసుమంచి తహసీల్దార్, ఎంపీడీవో, ఏపీఓ లకు ఫిర్యాదు చేశారు. అధికారులు ఏం చర్య తీసుకుంటారో తెలుసుకున్న అనంతరం తురకగూడెం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం




## గ్రామాభివృద్ధే ధ్యేయంగా ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థి రంగయ్య.

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిది ,డిసెంబర్.08,తరంగాలు :గ్రామాభివృద్ధి ద్యేయంగా స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు మగ్రితండా గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ధరావత్ రంగయ్య తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజల అవసరాలు తీర్చేలా ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చినట్లు రంగయ్య తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి స్వతంత్ర అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు గెలిపించాలని గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.






## కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాభివృద్ధి.



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్ 08, తరంగాలు:కేసముద్రం మండలం లోని కోరుకొండపల్లి, తౌర్య తండా గ్రామాలలో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థులు యాసాడి బాలాజీ రెడ్డి, భూక్య ఉమా-శ్రీనివాస్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, భూలోక్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సట్ల శ్రీనివాస్, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలోచించకుండా ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడతారు

**-ప్రభుత్వంలో లేని వారు ఎలాంటి నిధులు తీసుకురాలేరు-కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి- బీఆర్ఎస్ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దు-ఎర్రబెల్లి నోరు అదుపులో పెట్టుకో**

**- ప్రజా ప్రభుత్వం పై అసత్య ప్రచారం చేయడం ఆకాశం పై ఉమ్మి వేయడం ఒక్కటే - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



పర్వతగిరి, డిసెంబర్ 8, తరంగాలు: ఆలోచించకుండా ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడతారని,ప్రభుత్వంలో లేని వారు ఎలాంటి నిధులు తీసుకురాలేరని, అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పరిధిలోని పర్వతగిరి, రావూరు, పెద్ద తండా, అన్నారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు విస్తృత ప్రచారం నిర్వహించారు.తొలుత గ్రామాల్లోని ప్రజలు డప్పు, చప్పుళ్ళు,



కోలాటాలు, డీజే లతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు.గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

**ఎర్రబెల్లి ఖబర్దార్...నోరు అదుపులో పెట్టుకో**

సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాజకీయపబ్బం కడుపుకోవడం కోసం సీఎం రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా ప్రభుత్వం పై అసత్య ప్రచారం చేయడం ఆకాశం పై ఉమ్మ వేయడం ఒక్కటే అన్నారు.చేసిన అభివృద్ధిపై మాట్లాడే దమ్ము లేక అసత్య ప్రచారం చేస్తున్నాడని ఎర్రబెల్లి పై విమర్శలు గుప్పించారు. మంత్రిగా ఉండి బతుకమ్మ చీరల పేరుతో మహిళలకు మిరిచ్చిన చీరలు పొలాల దగ్గర పిట్టలు రాకుండా కట్టుకున్నారని గుర్తు చేశారు. అల్లాంటిది ఈ రోజు రేవంత్ రెడ్డి మహిళలకు ఇచ్చిన ఇందిరమ్మ చీరలపై మీరు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్లు ఉంన్నాయన్నారు.ఎర్రబెల్లి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితువు పలికారు. లేదంటే



మా కాంగ్రెస్ యువ నాయకులు గ్రామాలలో నిన్ను తిరగనివ్వరిని హెచ్చరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల పర్వతగిరి గ్రామ పార్టీ అభ్యర్థి చీదురు శంకర్, పెద్ద తండా సర్పంచ్ అభ్యర్థి భుక్య సుశీల - వీరన్న, అన్నారం సర్పంచ్ అభ్యర్థి గాడిపెల్లి మహేందర్, రావూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యాకలక్ష్మీ గుర్తుల మీద ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే నాగరాజు ఆయా గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు









# చెరుకుపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తా

**-గ్రామంలోని సమస్యల మీద పూర్తి అవగాహన ఉంది- గ్రామ సర్పంచ్ అభ్యర్థి అల్లి సంధ్యారాణి మల్లేష్**

నలగొండ ఆర్సీ, డిసెంబర్ 8, తరంగాలు:చెరుకుపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తా అని, నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న గ్రామ సర్పంచ్ అభ్యర్థి అల్లి సంధ్యారాణి మల్లేష్ అన్నారు. సోమవారం ఆవె చెరుకుపలి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2018 సంవత్సరానికి ముందు గ్రామంలో రాజకీయ వాతావరణం బాగాలేదని అన్నారు. ప్రస్తుతం ప్రస్తుతం ఎమ్మెల్యే వేముల వీరేశమంచి వాతావరణం ఏర్పాటు చేశారని అన్నారు.గ్రామ ప్రజలు దానిని గమనించి కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పథకాలు మంచిగా కొనసాగుతున్నాయని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గ్యాస్ సబ్సిడీ, మనకు సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. గ్రామంలో 20 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడం జరిగింది అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చెరుకుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. తనను సర్పంచ్ గా గెలిపించిన తర్వాతగ్రామంలో ఉన్న మురికకాలువల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సిసి రోడ్లు కొత్తగా వేయిస్తామని అన్నారు. ఎస్సీ కాలనీకి ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సింగిల్ పించాలన్నారు.మోడల్ గ్రామంగా తీర్చిదిద్దామని అన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు




# కాంగ్రెస్ నమ్మించి మోసం చేసింది

**భవిష్యత్తులో కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు**

**బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు జరపాలి లేదంటే రాష్ట్రంలో యుద్ధమే**

**తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ ఆర్. కృష్ణయ్య**


**తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కంచిగారి ప్రవీణ్ కుమార్**



ముషీరాబాద్, : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించి బీసీలను నమ్మించి మోసం చేసిందని తెలంగాణ బీసీ జాక్ చైర్మన్, ఎంపీ ఆర్. కృష్ణయ్య ఆరోపించారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం విద్యానగర్ లోని బీసీ భవన్ లో తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కంచిగారి ప్రవీణ్ కుమార్ ను ఎంపీ ఆర్. కృష్ణయ్య నియమించి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారుఈ సందర్భంగా ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ చట్టబద్ధంగా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ అధ్యక్షులు పదేపదే ప్రకటించి ఏడాది కాలంగా బీసీలను నమ్మిం చి మోసం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం మొదటి నుంచే వివిధ పార్టీల మద్దతు ద్వారా పోరాడితే సాధించే అవకాశం ఉన్నా చిత్తశుద్ధితో ప్రయత్నం చేయడం లేదన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ నాయకత్వం వహించే ఇండియా కూటమికి లోకసభలో 240 మంది ఎంపీలు ఉన్నా ఒక్కరోజు పార్లమెంటులో ప్రశ్నించలేదన్నారు. అలాగే ప్రధాన మంత్రితో కలిసి చర్చించలేదని అన్నారఇప్పటికైనా ఎన్నికలను ఆపి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో యుద్ధమే కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన కంచి గారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారుఅదేవిధంగా 42% రిజర్వేషన్ల అమలు అయ్యేంత వరకు పోరాటం చేస్తానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపీ ఆర్. కృష్ణయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రిషి అరుణ్ బాబు, బీసీ మిత్రులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు భరత్ గౌడ్, టి. రాజ్ కుమార్ చిక్కుడు బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# జీహెచ్ఎంసీలో 300 వార్డులు

**త్వరలోనే వార్డుల డీలిమిటేషన్**




హైదరాబాద్ సిటీ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉండబోయే వార్డుల సంఖ్యపై నెలకొన్న సస్పెన్షన్‌కు తెరదించింది. ఇప్పటివరకు ఉన్న 150 వార్డుల సంఖ్యను ఏకంగా 300కు పెంచుతూ ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు జీవో ఎంఎస్ 266ను విడుదల చేశారుదీంతో జీహెచ్ఎంసీ ఎన్నికల నిర్వహణకు ప్రధాన అడ్డంకి తొలగిన ట్లయింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఇటీవల జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ విలీనంతో నగరం 'తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్'గా విస్తరించింది. ఈ నేపథ్యంలో పాలనా సౌలభ్యం కోసం వార్డుల సంఖ్యను ఎంతకు పెంచాలనే దానిపై సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమగ్ర అధ్యయనం చేసింది27 అర్బన్ లోకల్ బాడీల విలీన సందర్భంలో వార్డుల పునర్వ్యవస్థీకరణ ముసా యిదా పేరుతో సీజీజీ ఇచ్చిన నివేదికను జీహెచ్ఎంసీ కమిషనర్ ప్రభుత్వానికి సమర్పించారు. దీనిని క్షుణ్ణం గా పరిశీలించిన ప్రభుత్వం.. కమిషనర్ ప్రతిపాదన మేరకు వార్డుల సంఖ్యను 300గా ఖరారు చేసింది. దీంతో జీహెచ్ఎంసీ ఎన్నికలకు శరవేగంగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. వార్డుల సంఖ్య ఖరారు కావడంతో ఇక క్షేత్రస్థాయిలో భౌగోళిక సరిహద్దుల విభజన మొదలుకానుంది. ప్రతి 40 వేల జనాభాకు ఒక వార్డు చొప్పున 300 వార్డులను విభజించనున్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ ప్రతినిధి, 8 సెప్టెంబర్, తరంగాలు: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎం ల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సోమవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చినఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి నుండి హరిశంకర్, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మానసిక దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ




**డాక్టర్ అనితా రెడ్డి**

**మానసిక దివ్యాంగులకు అన్నీహక్కులు ఉంటాయి**

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 08,తరంగాలు : మానసిక దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అనిడాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ప్రపంచ మానసిక దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాజీపేట లోని బన్ను మనోవికాస కేంద్రం లో సంస్థ నిర్వహకులు కిరణ్ కుమారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.బన్ను మనో వికాస కేంద్ర%శీ% లో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లల హక్కుల కోసం అవగాహన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అనంతరం బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పిల్లల పాటలు,డాన్సులు అందరిని అలరించాయి.అనంతరం పిల్లలకు పండ్లు,స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ అనితా రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు.డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు అన్నీ హక్కులు ఉంటాయని, ముఖ్యంగా ఆస్తి హక్కు కూడా ఉంటుందని అన్నారు.ప్రత్యేక అవసరాలు కల్గిన బాల బాలికలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, ప్రేమ ను పంచాలని అన్నారు. మానసిక దివ్యా%శీ%గులు అయిన చిన్నారులకు ఎలాంటి అవసరాలు ఉన్నా వారికి ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటామన్నారు.వారి గుర్తింపు కార్డులు ,పెన్షన్ కార్డుల ప్రక్రియ సులభతరం చేయాలని , మానసిక నిపుణులు సందర్శించి వీరికి సేవలు అందించేలా సంబంధించిన అధికారులను కోరుతామని తెలిపారు.మానసికదివ్యాంగుల హక్కులను కాపాడటం మన బాధ్యత అన్నారు. వారిని హేళన చేయడం పిచ్చి వారు అనడం కొట్టడం,కట్టివేయడం చేస్తే శిక్షార్హులవుతారని అన్నారు. పిల్లలకు ఎంతో ప్రేమ, ఓర్పుతో విద్యని నేర్పుతూ మానసిక పరిపక్వత వచ్చేలా కృషి చేస్తున్న సంస్థని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు కిరణ్ కుమారి, రాము, టీచర్స్,పిల్లలు పాల్గొన్నారు.



### టీమ్ఇండియాకు జరిమానా..

# మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత

సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1తో కైవసం చేసుకుంది. మొదటి, మూడో వన్డేలో టీమ్ఇండియా గెలిచింది. రాయ్‌పుర్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో మాత్రం సౌతాఫ్రికా విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో భారత్ స్లో ఓవర్ రేట్ నమోదు చేయడంతో తాజాగా ఐసీసీ జరిమానా విధించింది. నిర్ణీత సమయం కంటే రెండు ఓవర్లు తక్కువగా వేయడంతో ఓవర్‌కు ఐదు శాతం చొప్పున ఫైన్ వేసింది. దీంతో భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత పడనుందిఆన్ ఫీల్డ్ అంపైర్లు రాడ్ టక్కర్, రోహన్ పండిట్.. థర్డ్ అంపైర్ సామ్ నోగాజ్‌స్కీ, ఫోర్త్ అంపైర్ జయరామన్ మదనగోపాల్ కలిసి జరిమానా విధించాలని మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన దానికి ఆమోదం తెలిపారు. కెప్టెన్ కేఎల్ రాహుల్ తప్పును, ప్రతిపాదిత శిక్షను అంగీకరించాడు. డిసెంబరు 9 నుంచి సఫారీలతో భారత్ ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడనుంది. తొలి మ్యాచ్‌కు కటక్‌లోని బారాబాతి స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. డిసెంబర్ 11న ముల్లాన్‌పుర్, 14న ధర్మశాల, 17న లఖ్‌నవూ, 19న అహ్మదాబాద్‌లో మిగిలిన మ్యాచ్‌లు జరగనున్నాయి.

# ఓపెనర్‌గా గిల్ శాంసన్.. సూర్యకుమార్ ఓటు ఎవరికంటే?



గాయాల బారినపడి కోలుకున్న శుభ్‌మన్ గిల్ హార్దిక్ పాండ్య మళ్లీ భారత జట్టులోకి రావడంపై టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశాడు. అనుభవజ్ఞుడైన హార్దిక్ రాకతో జట్టులో సమతూకం వచ్చిందన్నాడు. డిసెంబరు 9 నుంచి సౌతాఫ్రికాతో భారత్ ఐదు టీ20లు ఆడనుంది. తొలి మ్యాచ్ కటక్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు సూర్యకుమార్ విలేకరులతో మాట్లాడాడు. ఓపెనింగ్ స్థానానికి సంజు శాంసన్ కు బదులు శుభ్‌మన్ గిల్ అర్హుడని పేర్కొన్నాడు. 2023లో టీ20ల్లోకి పునరాగమనం చేసిన సంజు.. అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకున్నాడు. 2024 అక్టోబర్ వరకు ఓపెనర్‌గా నిలకడగా రాణించాడు. ఆసియా కప్ నుంచి శుభ్‌మన్ గిల్ రెగ్యులర్‌గా టీ20 జట్టులో భాగం కావడంతో శాంసన్‌ను మిడిల్ ఆర్డర్‌లో ఆడించారు. కానీ, ఆ స్థానంలో ఐదు ఇన్నింగ్స్‌ల్లో ఒక్కసారి మాత్రమే హాఫ్ సెంచరీ చేశాడు. దీంతో నవంబర్‌లో ఆసీస్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌లో చివరి మూడు మ్యాచ్‌ల్లో సంజును తుది జట్టు నుంచి తప్పించి జితేశ్ శర్మకు అవకాశం ఇచ్చారు.'అవకాశం ఉన్నప్పుడు సంజు ఓపెనింగ్ చేశాడు. ఇప్పుడు ఓపెనర్లు కాకుండా మిగతా వారంతా ఎక్కడైనా బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. శాంసన్ ఓపెనర్‌గా రాణించాడు. కానీ, అతని కంటే ముందు గిల్ శ్రీలంకతో సిరీస్‌లో ఓపెనింగ్ చేశాడు. కాబట్టి ఆ స్థానంలో ఆడటానికి శుభ్‌మన్ అర్హుడు. శాంసన్‌కు చాలా అవకాశాలు ఇచ్చాం. అతను ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా ఉంటాడు. ఇది జట్టుకు ఎంతో ఉపయోగకరం. జితేశ్ శర్మ, శాంసన్ ఒకే రకమైన ఆటగాళ్లు. వారిద్దరూ జట్టులో ఉండటం జట్టుకు దోహదపడుతుంది. ఇద్దరిలో ఎవరిని తుది జట్టులోకి తీసుకోవాలనే తలనొప్పి ఉండటం మంచిదే' అని సూర్యకుమార్ పేర్కొన్నాడు. సఫారీలతో టీ20 సిరీస్‌కు రింకు సింగ్‌ను ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నించగా.. సూర్య సమాధానం

### 2026: టీ20 ప్రపంచ కప్..

# ఐసీసీకి షాక్ ఇచ్చిన జియోహాట్‌స్టార్

ఇంటర్నెట్ డెస్క్: వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్ (%20 ఔశీతీశ్రీ‌స జబజూ% 2026)నకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ మెగా టోర్నీ జరగనుంది. మ్యాచ్‌ల షెడ్యూల్ కూడా ప్రకటించారు. అయితే, టోర్నీకి ముందు ఐసీసీకి జియోహాట్‌స్టార్ షాక్ ఇచ్చింది! టోర్నమెంట్ అధికారిక ప్రసారకర్త బాధ్యతల నుంచి వైదొలగుతామని ఐసీసీకి చెప్పినట్లు సమాచారం. అంతేకాక నాలుగు సంవత్సరాల భారత మీడియా హక్కుల ఒప్పందంలోని మిగిలిన రెండేళ్ల కాంట్రాక్ట్‌ను కొనసాగించలేమని అధికారికంగా తెలియజేసినట్లు వార్తలొస్తున్నాయి. జియోహాట్‌స్టార్ ఉన్న పళంగా ఈ నిర్ణయం తీసుకోవడానికి ఆ ఓటీటీ ప్లాట్ ఫామ్‌కు వస్తున్న భారీ ఆర్థిక నష్టాలే కారణమని తెలుస్తోందిఆసక్తికరమైన విషయం ఏమిటంటే దాదాపు 2.4 బిలియన్ల డాలర్లతో 2026-29 మధ్య కాలానికి భారత మీడియా హక్కులకు సంబంధించిన విక్రయ ప్రక్రియను ఐసీసీ తాజాగా ప్రారంభించింది. జియోహాట్‌స్టార్ 2024-27 మధ్య కాలానికి 3 బిలియన్ల డాలర్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పుడు జియోహాట్‌స్టార్ వైదొలగాలని నిర్ణయించుకోవడంతో బిడ్‌లు వేయాలని పలు ప్రధాన ఓటీటీ ప్లాట్ ఫామ్‌లకు ఐసీసీ ఆహ్వానాలు పంపింది. సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో వంటి సంస్థలను సంప్రదించినట్లు సమాచారం. కానీ, ఒప్పందం విలువ అధికంగా ఉండటంతో ఇప్పటివరకు ఎవరూ ముందుకు రాలేదని తెలుస్తోంది.






# ఇక మొదలెడదామా.. టీ20లకు వేళాయె

%ఇంటర్నెట్ డెస్క్: దక్షిణాఫ్రికా జట్టు ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తోంది. ఇందులోభాగంగా.. ఇప్పటికే టెస్ట్, వన్డే సిరీస్ ముగిశాయి. రేపటినుంచి టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. 0-2 తేడాతో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయిన టీమ్ఇండియా (%ఖుఎ ×అఽఱఖు%), 2-1 తేడాతో వన్డే సిరీస్‌ను సొంతం చేసుకుంది. ఇక ఇప్పుడు టీ20ల వంతు వచ్చింది. కొంతకాలంగా రెడ్‌బాల్ క్రికెట్‌లో టీమ్ఇండియా ప్రదర్శన పేలవంగా ఉంది. అయినప్పటికీ వైట్ బాల్ క్రికెట్‌లో.. ముఖ్యంగా టీ20 ఫార్మాట్లో మాత్రం మంచి ప్రదర్శనలు చేస్తోంగిల్ వచ్చేశాడు..దక్షిణాఫ్రికాతో మొదటి టెస్ట్ సందర్భంగా గాయానికి గురైన శుభ్‌మన్ గిల్ (%హ్త్రబఎఖఅ +అశ్రీశ్రీ%) ఆ మ్యాచ్‌లో కేవలం మూడు బంతులు మాత్రమే ఎదుర్కొన్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో అసలు మైదానంలోకి రాలేదు. రెండో టెస్ట్‌కు పూర్తిగా దూరమయ్యాడు. గాయం నుంచి కోలుకోకపోవడంతో వన్డే సిరీస్‌లోనూ పాల్గొనలేదు. ప్రస్తుతం పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో టీ20 జట్టుకు ఎంపికయ్యాడుసమతూకంగా జట్టు.. అభిషేక్‌శర్మ లాంటి డేరింగ్ అండ్ డాషింగ్ ఓపెనర్, సూర్యకుమార్ యాదవ్, తిలక్‌వర్మ, సంజు శాంసన్, శుభ్‌మన్ గిల్ లాంటి బ్యాటర్లు, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ లాంటి ఆల్‌రౌండర్లతో టీమ్ఇండియా బ్యాటింగ్ లైన్ బలంగా ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి లాంటి వికెట్ టేకర్లతో భారత జట్టు సమతూకంగా కనిపిస్తోంది. వీరందరికీ అపారమైన ఐపీఎల్ అనుభవముండటం టీమ్ఇండియాకు కలిసొచ్చే అంశంముఖాముఖి.. భారత్‌దే పైచేయి!ఇప్పటివరకు టీమ్ఇండియా, దక్షిణాఫ్రికా జట్లు 31 సార్లు టీ20ల్లో ముఖాముఖి తలపడ్డాయి. ఇందులో 18 మ్యాచుల్లో భారత జట్టు విజేతగా నిలిచింది. 12 మ్యాచుల్లో సఫారీల జట్టు గెలిచింది. 1 మ్యాచ్‌లో మాత్రం ఫలితం తేలలేదు. ఇక స్వదేశంలో టీమ్ఇండియా 5 మ్యాచుల్లో విజయం సాధిస్తే, 9 మ్యాచుల్లో విజయం సాధించింది. సౌతాఫ్రికా.. భారత్‌లో భారత్‌పై 6 మ్యాచుల్లో గెలిచింది. తటస్థ వేదికల్లో తలపడిన మ్యాచుల్లో టీమ్ఇండియా 4 సార్లు జయకేతనం ఎగురవేస్తే.. దక్షిణాఫ్రికా 2 మ్యాచుల్లో విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో.. వన్డే సిరీస్‌లో సత్తా చాటినట్లే, మంగళవారం (డిసెంబర్ 9) నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌లోనూ టీమ్ఇండియా విజేతగా నిలవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# నితీశ్.. ఏడాదిలో ఎంత మార్పు?

నితీశ్ కుమార్ రెడ్డి.. గత ఏడాది భారత క్రికెట్ వర్గాల్లో మార్మోగిన పేరు. కపిల్ దేవ్, హార్దిక్ పాండ్యల తర్వాత భారత జట్టుకు ఒక నికార్సైన ఆల్‌రౌండర్ దొరికాడంటూ అతడి గురించి అందరూ గొప్పగా మాట్లాడుకున్నారు. ఐపీఎల్‌లో సత్తా చాటి వెలుగులోకి వచ్చిన ఈ తెలుగు కుర్రాడు.. కొన్ని నెలల వ్యవధిలో భారత జట్టులో కీలక ఆటగాడైపోయాడు. మూడు ఫార్మాట్లలో టీమ్ ఇండియాకు ప్రాతినిధ్యం వహించే అతి కొద్ది మంది క్రికెటర్లలో ఒకడిగా ఎదిగాడు. కానీ తన మీద పెరిగిన అంచనాలను అందుకోలేకపోవడంతో ఇప్పుడు మూడు ఫార్మాట్లలోనూ అతడి స్థానం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి తలెత్తింది. దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌కు జట్టులో ఉన్నప్పటికీ తుది జట్టులో ఆడే అవకాశమే దక్కలేదు నితీశ్‌కు. 2024 ఐపీఎల్ ముందు వరకు నితీశ్ కుమార్ రెడ్డి ( పేరు క్రికెట్ అభిమానులకు పరిచయం లేదు. ఈ ఆంధ్ర ఆల్‌రౌండర్ తెలుగు రాష్ట్రాల్లో కూడా అప్పటికి పెద్ద పాపులర్ కాదు. కానీ 2024 ఐపీఎల్‌లో సంచలన ప్రదర్శనతో క్రికెట్ అభిమానులను ఒక ఊపు ఊపేసిన సన్‌రైజర్స్ జట్టులో నిలకడగా రాణించిన క్రికెటర్లలో నితీశ్ కూడా ఒకడు. అంతకుముందు సీజన్లో రెండు ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడినా.. అతడికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. 2024 ఐపీఎల్‌లో నితీశ్ 13 ఇన్నింగ్స్‌ల్లో 33.67 సగటుతో 303 పరుగులు చేయడంతో భారత జట్టులోకి రావడానికి ఎంతో సమయం పట్టలేదు. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో అవకాశం అందుకుని.. రెండో మ్యాచ్‌లో మెరుపు అర్ధశతకం (49 బంతుల్లో 74)తో ఆకట్టుకున్నాడు. దీంతో కొన్ని నెలల తర్వాత అతడికి ఆస్ట్రేలియా పర్యటనలో టెస్టు సిరీస్ ఆడే అద్భుత అవకాశం దక్కింది. ఆ సిరీస్‌లో అతను మరింతగా ఆశ్చర్యపరిచాడు. ప్రఖ్యాత మెల్‌బోర్న్ స్టేడియంలో గొప్ప ఇన్నింగ్స్ (114) ఆడాడు. ఆ ఇన్నింగ్స్ సునీల్ గావస్కర్ లాంటి దిగ్గజాన్ని అమితంగా ఆకట్టుకుంది. నితీశ్ మీద ప్రశంసలు కురిపించడమే కాక.. అతడి తల్లిదండ్రులను సైతం కలుసుకుని అభినందించాడు సన్నీ. ఈ ఇన్నింగ్స్ తర్వాత నితీశ్ మీద అంచనాలు పెరిగిపోయాయిఆల్‌రౌండర్ అనగలమాకానీ ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత నితీశ్ ఫామ్ కోల్పోయాడు. అతడిని ఫిట్‌నెస్ సమస్యలు కూడా వెంటాడాయి. దీంతో జట్టులోకి అతను వస్తూ పోతున్నాడు. కానీ ఏ ఫార్మాట్లోనూ నిలకడగా రాణించడం లేదు. టెస్టుల విషయానికి వస్తే.. మెల్‌బోర్న్ శతకం తర్వాత అతను ఆరు టెస్టులు ఆడాడు. అందులో 11.33 సగటుతో కేవలం 102 పరుగులే చేశాడు. అందులో ఒక్క అర్ధశతకం కూడా లేదు. ఇంగ్లాండ్ పర్యటనలో రాణించలేకపోయిన నితీశ్.. గాయం కారణంగా అర్ధంతరంగా పర్యటన నుంచి నిష్క్రమించాడు. తర్వాత వెస్టిండీస్‌పై ఆడాడు కానీ ప్రదర్శన గొప్పగా లేదు. తాజాగా దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్‌కు అతణ్ని పక్కన పెట్టారు. ముందు జట్టులోకి ఎంపిక చేసినప్పటికీ, తర్వాత విడుదల చేసి ఇండియా-ఎకు ఆడుకోమన్నారు. ఐతే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయపడడంతో రెండో మ్యాచ్‌లో నితీశ్‌కు అవకాశం దక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో 10 పరుగులు చేసిన అతను.. రెండో ఇన్నింగ్స్‌లో డకౌటయ్యాడు. జట్టు డ్రా కోసం పోరాడుతున్న స్థితిలో ఓపిగ్గా ఆడాల్సిన నితీశ్.. రివర్స్ స్వీప్ షాట్‌కు ప్రయత్నించి ఔటవడంతో తీవ్ర విమర్శలు తప్పలేదు. ఈ మ్యాచ్‌లో నితీశ్ బౌలర్‌గానూ పూర్తిగా నిరాశపరిచాడు.ఇక ఈ ఏడాది అతడికి ఒక్క టీ20 మ్యాచ్‌లో మాత్రమే అవకాశం దక్కింది. అందులో బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. వన్డేల్లో రెండు మ్యాచ్‌లు అవకాశమిచ్చారు.



### 2025-26:

# తొలి మ్యాచ్‌లోనే సెంచరీ..



రికార్డ్ సమం చేసిన బరోడా బ్యాటర్ అమిత్ పాసి...సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా హైదరాబాద్‌లోని జింఖానా మైదానం వేదికగా ఈ రోజు (సోమవారం) బరోడా, సర్వీసెస్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భాగంగా బరోడా వికెట్ కీపర్ బ్యాటర్ అమిత్ పాసి.. తన తొలి టీ20 మ్యాచ్‌లోనే అత్యధిక పరుగులు చేసిన రికార్డ్ అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అతడు సెంచరీతో (114) సత్తా చాటాడు. దీంతో సియాల్‌కోట్ స్టాలియన్స్ జట్టు తరఫున మే 2015లో తన తొలి మ్యాచ్‌లోనే 48 బంతుల్లో 114 పరుగులు చేసిన పాకిస్థాన్ క్రికెటర్ బిలాల్ ఆసిఫ్‌తో సమంగా నిలిచాడు.అలాగే అరంగేట్ర మ్యాచ్‌లోనే సెంచరీ చేసిన మూడో భారత బ్యాటర్‌గా అమిత్ పాసి రికార్డు సృష్టించాడు. అంతకు ముందు 2019లో చండీగఢ్ తరఫున శివమ్ భాంబ్రి హిమాచల్ ప్రదేశ్‌పై 106 పరుగులు చేశాడు. అలాగే 2010లో హైదరాబాద్ తరఫున అక్షత్ రెడ్డి, ముంబయిపై 105 పరుగులు చేశాడు. అయితే ఈ మూడు సెంచరీలు కూడా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనే రావడం విశేషఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన అమిత్‌పాసి 24 బంతుల్లోనే హాఫ్‌సెంచరీ, 44 బంతుల్లోనే సెంచరీ చేశాడు. చివరికి 55 బంతుల్లో 114 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. బరోడా జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. తొలుత టాస్ గెలిచిన బరోడా మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. అమిత్ పాసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. వి.సొలంకి (25), భాను పనియా (28లి) ఫర్వా లేదనిపించారు. మిగతా బ్యాటర్లు పెద్దగా పరుగులు చేయలేదు. సర్వీసెస్ బౌలర్లలో అభిషేక్ తివారీ 3, మోహిత్ రాథే, రవి చౌహాన్ తలో వికెట్ తీసుకున్నారు



## అదృష్టం అంటే ఈ తెలుగమ్మాయిదే!

కొందరికి సినిమా అవకాశాలు అన్నవి అనుకోకుండా వస్తాయి. కెరీర్ ప్లానింగ్ లో సినిమా లేకపోయినా? అనూహ్యంగా వచ్చిన అవకాశాలతో ఈ రంగంలో స్థిరపడిన వారు చాలా మంది ఉన్నారు. నటుడు రాహుల్ రామకృష్ణ ఇండస్ట్రీలో ఎలాంటి ప్రయత్నాలు చేయకుండానే సక్సెస్ అయ్యాడు. టాలీవుడ్ లో స్థిరపడ్డాడు. అర్జున్ రెడ్డి చిత్రం అతడి జీవితాన్నే మార్చేసింది. ఇంకా ఇలాంటి వాళ్లు చాలా మంది ఉన్నారు. తెలుగు అమ్మాయి శివానీ నాగరం కడూఆ అలాగే క్లిక్ అయినట్లు తెలిపింది. శివానీ సినిమాల్లోకి రావాలని ముందెప్పుడు అనుకోలేదంది.ఓ షార్ట్ ఫిల్మ్ కోసం తొలిసారి కెమెరా ముందుకొచ్చింది. ఆ గుర్తింపు తోనే సినిమా అనే థాట్ మనసులో మొదలింది. అటుపై %-%అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్ లో ఛాన్స్ అందుకుంది. ఆ చిత్ర దర్శక, నిర్మాతలు యూ ట్యూబ్ లో చూసి అమ్మడిని అప్రోచ్ అవ్వడం..పాత్రకు సెట్ అవుతుందని భావించి ఎంపిక చేసారు. తొలి సినిమా షూటింగ్ సమయం లో చాలా టెన్షన్ పడింది. కానీ ఇప్పుడా టెన్షన్ పోయి నటిగా ధైర్యంగా పని చేస్తోంది. ఆ తర్వాత నటించిన లిటిల్ హార్ట్స్ కూడా మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం కొత్త అవకాశాలు బాగానే వస్తున్నాయిఈ నేపథ్యంలో కాలమే తనని స్టార్ గా మార్చిందని..తనని తాను ఎప్పుడూ అలా ఊహించుకోలేదంది శివానీతాను నటిని అయినా బ్యూటీ విషయంలో చాలా సింపుల్ గా ఉంటానంది. చర్మ సంరక్షణ కోసం క్రీములు వాటికి దూరంగా ఉంటానంది. వీలైనంత వరకూ నేచురల్ గా కనిపించడానికి ఇష్టపడతానంది. శరీరానికి కావాల్సినన్నీ నీళ్లు మాత్రం క్రమం తప్పకుండా తాగుతానంది. రాత్రి సమయంలో మాత్రం మాయిశ్చరైజర్ తప్పనిసరిగా వాడుతానంది. వారానికి ఒకసారి చర్మానికి పెసరడిండి మాత్రం రాస్తానందిఇక టాలీవుడ్ లో నటీమణుల మధ్య ఎలాంటి కాంపిటీషన్ ఉందన్నది తెలిసిందే. ఒక్క ఛాన్స్ కోసం ఎంతో మంది క్యూలో ఉన్నారు. స్థానిక భామలతో పాటు ముంబై, చెన్నై, కేరళ, బెంగుళూరు ప్రాంతాల నుంచి దిగుమతి అవుతోన్న వారి సంఖ్య అంతకంతకు కనిపిస్తోంది. సాధారణంగా తెలుగు హీరోయిన్లకు అవకాశాలివ్వడానికి దర్శక, నిర్మాతలు కూడా ముందుకు రారు. స్థానిక నటులతో కొన్ని రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయని భయం కూడా ఓ కారణం. వాటన్నింటిని బ్రేక్ చేసి శివానీ ఛాన్సులు అందుకుంటుంది. ఇంత వరకూ గ్లామర్ పాత్రల్లో నటించలేదు.

## వెంకీ సార్ వెరీ మచ్ సెలెక్టివ్..!



సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ తర్వాత వెంకటేష్ నెక్ట్స్ త్రివిక్రమ్ తో సినిమా చేస్తున్నాడు. ఇద్దరు కలిసి రెండు దశాబ్దాల క్రితం పనిచేశారు. త్రివిక్రమ్ రైటర్ గా ఉన్నప్పుడే వెంకటేష్ తో సూపర్ హిట్ ఇచ్చాడు. ఇప్పుడు ఆయన స్టార్ డైరెక్టర్ అయ్యాక ఈ ఇద్దరు కలిసి చేసే మ్యాజిక్ ఎలా ఉంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు. వెంకటేష్ త్రివిక్రమ్ కాంబినేషన్ సినిమా కోసం ఫ్యాన్స్ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. హారిక హాసిని బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంవెంకటేష్ డేట్స్ ఇస్తే సినిమా పూర్తి చేయాలని.2026 సమ్మర్ కి రిలీజ్ చేసేలా వెంకటేష్ గురూజీ ప్లాన్ చేస్తున్నారు. ఐతే ఈ సినిమా తర్వాత వెంకటేష్ నెక్ట్స్ ఏ డైరెక్టర్ తో సినిమా చేస్తాడన్న సస్పెన్స్ కొనసాగుతుంది. అసలైతే లైన్ లో దృశ్యం 3 ఉంది. వెంకటేష్ డేట్స్ ఇస్తే సినిమా పూర్తి చేయాలని మలయాళ దర్శకుడు జీతూ జోసెఫ్ ప్రయత్నిస్తున్నారు. ఆల్రెడీ మలయాళంలో మోహన్ లాల్ తో రెండు నెలల్లో సినిమా షూటింగ్ పూర్తి చేశారుఐతే దృశ్యం 3 తో పాటు వెంకటేష్ తో సినిమా చేయాలనే ప్లాన్ ఉన్న డైరెక్టర్స్ చాలా మంది ఉన్నారు. ఈ లిస్ట్ లో యువ దర్శకుడు తరుణ్ భాస్కర్ నుంచి టాలెంటెడ్ డైరెక్టర్ వేణు ఊడుగుల వరకు ఉన్నారు. వెంకటేష్ సినిమా ఓకే చేయాలంటే అదంత ఈజీగా జరిగే పని కాదు. వెంకటేష్ తో సినిమా అంటే ముందు సురేష్ బాబు కథ ఓకే చేయాలన్న టాక్ ఉంది. ఐతే కొన్ని స్టోరీస్ సురేష్ బాబు కాదన్నా సరే వెంకటేష్ రిస్క్ చేసి సక్సెస్ అందుకున్నారు.శైలేష్ కొలనుతో వెంకటేష్ చేసిన సైంధవ్..యువ దర్శకులతో వెంకటేష్ పని చేయాలని అనుకుంటున్నారట. ఐతే శైలేష్ కొలనుతో వెంకటేష్ చేసిన సైంధవ్ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆ సినిమా సక్సెస్ అయితే మరికొన్ని ప్రయోగాలు వెంకటేష్ చేసే ఛాన్స్ ఉండేది. కానీ ఆ సినిమా రిజల్ట్ వెంకటేష్ ని కూడా డిజప్పాయింట్ చేసింది. అందుకే స్టోరీ సెలక్షన్స్ లో ఆచి తూచి అడుగులు వేస్తున్నారు.వెంకటేష్ నుంచి ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ వస్తే చాలు అదే సంక్రాంతికి వస్తున్నాం తరహాలో సూపర్ హిట్ కలెక్షన్స్ తెచ్చి పెడుతుంది. సో వెంకీ మామ త్రివిక్రం తర్వాత ఎవరితో సినిమా చేస్తాడో తెలియదు కానీ ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్ తోనే రాబోతున్నారని మాత్రం అర్థమవుతుంది. త్రివిక్రం సినిమా పూర్తయ్యే సరికి వెంకటేష్ నెక్ట్స్ సినిమా ఎవరితో అన్న క్లారిటీ వస్తుంది. ప్రస్తుతం అయితే ఆయన కథలను వింటూ సరైన స్టోరీ పిక్ చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు

## రియాలిటీ చెడకుండానే విజువల్ మాయాజాలం



%భారతదేశంలో నెవ్వర్ బిఫోర్ అని చెప్పుకునేలా ఒక భారీ చిత్రం 2027లో విడుదలకు వస్తుంది. ఇది వార్నర్ బ్రదర్స్ సినిమాలాగా, కామెరూన్ సినిమాలాగా ఆశ్చర్యపరుస్తుందని అభిమానులు బలంగా నమ్ముతున్నారు. ఇది ఏ సినిమానో ఈపాటికే అర్థమై ఉంటుంది. కచ్చితంగా అది ఎస్.ఎస్.రాజమౌళి తెరకెక్కిస్తున్న వారణాసి. సూపర్ స్టార్ మహేష్ - ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలలో నటిస్తున్న ఈ సినిమాని ఇండియానా జోన్స్ లైన్స్ లో అత్యంత భారీగా రూపొందిస్తున్నారు. ఈ చిత్రం కోసం దాదాపు 900కోట్ల మేర బడ్జెట్ ని ఖర్చు చేస్తున్నారని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. అడవులు, కొండలు కోనల్లో ఈ సినిమా కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తూ దర్శకధీరుడు అంచనాల్ని మరింత ఎక్కువగా పెంచారుఇప్పుడు ఎంపిక చేసుకున్న కాన్వాసు, బడ్జెట్ దృష్ట్యా కూడా ఈ సినిమా రాజమౌళి తెరకెక్కించిన అన్ని ఇతర చిత్రాల కంటే అత్యంత భారీతనంతో కళ్లు మిరుమిట్లు గొలిపే ట్రీట్ ఇస్తుందని అంచనా వేస్తున్నారు. ఇలాంటి సమయంలో రాజమౌళి అనుయాయుడు అయిన దర్శకరచయిత దేవకట్టా ఓ మాట చెప్పారు. ఇది ఈగ, బాహుబలి, ఆర్.ఆర్.ఆర్ లను మించి విజువల్ మాయాజాలంతో కట్టి పడేస్తుందని, కాన్వాస్ మరో లెవల్ లో ఉంటుందని చెబుతున్నారు. అంతేకాదు, విజువల్ గ్రాఫిక్స్, ఎఫెక్ట్స్ తో తెరకెక్కించినా ఎక్కడా వాస్తవికత చెడకుండా లాజిక్స్ మిస్ కాకుండా ఉంటుందని దేవకట్టా చెప్పారు. అంతేకాదు సన్నివేశాల్లో ఎమోషన్ కూడా ఎక్కడా డ్రాప్ అవ్వదని అన్నారుమొత్తానికి వారణాసి గురించి దేవకట్టా చెబుతున్న విషయాలు మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఈసారి బడ్జెట్, స్కేల్ దృష్ట్యా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని తెరకెక్కిస్తున్నారని కూడా అర్థం చేసుకోవచ్చుతన డ్రీమ్ ప్రాజెక్ట్ కోసం జక్కన్న ఏ స్థాయిలో హార్డ్ వర్క్ చేస్తున్నారో ఇటీవల టైటిల్ గ్లింప్స్ వేడుకలో వీక్షించాం. ఈ సినిమా స్పాన్, విజువల్స్ చూసిన తర్వాత గ్రాఫిక్స్, ఎఫెక్ట్స్ పరంగా హాలీవుడ్ కి ఏమాత్రం తీసిపోదని కూడా ఒక అంచనా ఏర్పడింది. మొదటి గ్లింప్స్ చూసిన తర్వాత ఈ సినిమాకి భారీ %ఎఖీశ% అవసరమని అందరూ అర్థం చేసుకున్నారు. ఎందుకంటే ఈ సినిమా కథలో స్పాన్ అలాంటిది. ఇందులో విభిన్న ప్రపంచాలను, భిన్నమైన కాలమానాలను చూపించబోతున్నారు. రాజమౌళి ఎంపిక చేసుకున్న కాన్వాస్ ని పరిశీలిస్తే, ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కావడం చాలా సవాళ్లతో కూడుకున్న పని అని కూడా నిపుణులు భావిస్తున్నారకానీ రాజమౌళి టీమ్ 2027 వేసవిలో విడుదల గురించి చాలా నమ్మకంగా ఉన్నారని చెబుతున్నారు. డెడ్ లైన్ ని రీచ్ అయ్యేందుకు చిత్ర బృందం ఐదు %ఎఖీశ% బృందాలతో సమాంతరంగా పనిచేస్తోంది. ఒక %ఎఖీశ% బృందం ఒక టైమ్ పీరియడ్- ఆ టైమ్ పీరియడ్ లో ప్రపంచాన్ని సృష్టించేందుకు పని చేస్తుంటే, మిగతా నాలుగు టీమ్ లు కూడా నాలుగు విభిన్నమైన టైమ్ ఫ్రేమ్ లలోని విజువల్ ప్రపంచాలను క్రియేట్ చేయడానికి వర్క్ చేస్తున్నాయి. కాబట్టి అన్ని కాలాదులకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులు ఏకకాలంలో సమాంతరంగా జరుగుతాయి. రాజమౌళి నిరంతరం గ్రాఫిక్స్ పని ఎలా సాగుతోందో ఔట్ పుట్ ఎలా ఉందో పర్యవేక్షిస్తున్నారు. జక్కన్న సాంకేతిక బృందం నిరంతరం షూటింగ్ సమయంలోనే కంటెంట్‌ను వీఎఫ్ఎక్స్ టీమ్ కి పంపుతోందని కూడా తెలుస్తోంది2026 చివరి నాటికి మొత్తం పనులు పూర్తి చేసి, అదే ఏడాది చివరి నాటికి ప్రమోషన్స్ పరంగా మరింత వేగం పెంచాలనేది ప్లాన్. ప్రతిదానికి ప్రణాళిక సిద్ధంగా ఉంది. 2027 మార్చి నాటికి ఈ భారీ చిత్రాన్ని విడుదలకు తేవాలనే పంతంతో జక్కన్న పని చేస్తున్నారు. అందుకే అతడి శ్రమను దగ్గరగా చూసాక దేవకట్టా, వారణాసి చిత్రాన్ని ఆకాశానికెత్తేసారని అర్థం చేసుకోవచ్చు. దేవకట్టా ప్రకారం.. రియాలిటీని చూస్తున్నట్టుగా థియేటర్ లో ఆడియెన్ సినిమాని ఆస్వాధించగలిగితే, వీఎఫ్ ఎక్స్ మాయాజాలం , ఎమోషన్స్ వర్కవుటైతే ఇది ఇండియన్ వెర్షన్ అవతార్ లా భారీ వసూళ్లను నమోదు చేస్తుందని కూడా భావించవచ్చుఆస్కార్ విన్నింగ్ సినిమా తీసిన డైరెక్టర్ గా రాజమౌళి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. గోల్డెన్ గ్లోబ్స్, హాలీవుడ్ క్రిటిక్స్ పురస్కారాలను కూడా తెచ్చిన ఘనతాాధ్యం కానిది కూడా తనకు మాత్రమే సాధ్యమేనని నిరూపించాడు. అందుకే వారణాసి చిత్రంపై ఇప్పుడు అత్యంత భారీ అంచనాలేర్పడ్డాయి. ఇటీవల విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ ఇంటర్నెట్ లో చాలా రికార్డులను బ్రేక్ చేసిన సంగతి తెలిసిందే.

## రామ్ పై భాగ్యశ్రీ ఆసక్తికర కామెంట్స్.. చూసి నేర్చుకోండయ్యా!



ఇకపోతే ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా మంచి టాక్ అందుకోవడంతో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన థ్యాంక్స్ మీట్ లో భాగ్యశ్రీ రామ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది.ప్రముఖ యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన నటనతో, అందంతో మెప్పిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. రామ్ పోతినేనితో కలిసి ఇటీవల ఆంధ్ర కింగ్ తాలూకా అనే సినిమాలో నటించింది. అలా నవంబర్ 27న విడుదలైన ఈ సినిమా మంచి టాక్ సొంతం చేసుకుంది. ఇదిలా ఉండగా మరొకవైపు ఈ సినిమా షూటింగ్ ఎప్పుడైతే మొదలు పెట్టారో అప్పటి నుంచే రామ్ పోతినేనితో రిలేషన్ లో ఉన్నట్లు పెద్ద ఎత్తున ఎఫైర్ రూమర్స్ కూడా వినిపించాయి. అయితే అవన్నీ పుకార్లు అంటూ కొట్టిపారేసింది. అయితే ఇప్పుడు తాజాగా రామ్ పోతినేని పై చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయిఇకపోతే ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా మంచి టాక్ అందుకోవడంతో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన థ్యాంక్స్ మీట్ లో భాగ్యశ్రీ రామ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. భాగ్యశ్రీ మాట్లాడుతూ.." రామ్ ఎప్పుడు కూడా చాలా పాజిటివ్ గానే ఆలోచిస్తాడు. రామ్ ఎక్కడ ఉంటే అక్కడ పాజిటివ్ ఎనర్జీ ఉంటుంది. ముఖ్యంగా సెట్స్ లో కూడా రామ్ పాజిటివ్ ఎనర్జీని తీసుకొచ్చాడు. ఆయన నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను" అంటూ భాగ్యశ్రీ తెలిపింది. ప్రస్తుతం ఈమె చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఈ కామెంట్స్ విన్న నెటిజన్స్.. కొంతమంది సెలబ్రిటీలు ప్రతి చిన్న విషయానికి చిరాకు పడుతూ ఉంటారు.. రామ్ ని చూసి నేర్చుకోండయ్యా అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి అయితే రామ్ పై భాగ్యశ్రీ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయిభాగ్యశ్రీ విషయానికి వస్తే.. పూణె నగరానికి చెందిన ఈమె మోడల్ గా కెరియర్ ను మొదలుపెట్టింది. ఆ తర్వాత నటిగా మారిన భాగ్య శ్రీ 2003లో వచ్చిన హిందీ చిత్రం యారియాన్ 2 అనే సినిమాతో అరంగేట్రం చేసింది. తర్వాత ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్, మాస్ మహారాజా రవితేజ కాంబినేషన్లో 2024 లో విడుదలైన తెలుగు సినిమా మిస్టర్ బచ్చన్ లో హీరోయిన్ గా నటించి మెప్పించింది. అలాగే ఈ సినిమాలో తన పాత్రకు తానే స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది కూడానైజీరియాలోని లాగోస్ లో చదువుకున్న ఈమె.. ఇండియా తిరిగి వచ్చి బిజినెస్ మేనేజ్మెంట్లో డిగ్రీలో చేరింది. ఆ సమయంలోనే మోడలింగ్ ను కెరీర్ గా ఎంచుకొని ఒక ఏజెన్సీ తో కలిసి పని చేసింది. అంతేకాదు పలు బ్రాండ్లకు అంబాసిడర్ గా వ్యవహరించిన ఈమె.. క్యాడ్బరీ డైరీ మిల్క్ సిల్క్ యాడ్ తో మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది. మిస్టర్ బచ్చన్ తర్వాత కింగ్డమ్ లో నటించిన ఈమె.. అలాగే తమిళ చిత్రం కాంత లో కూడా నటించింది. ఇప్పుడు ఆంధ్ర కింగ్ తాలూకాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.



## రాజా సాబ్ పై అవతార్ ఎఫెక్ట్.. అందుకే అక్కడ అలా..

ఇప్పటికే సినిమాకు సంబంధించిన టీజర్, గ్లింప్స్ కూడా హైదరాబాద్ లోని ప్రసాద్ ఐమ్యాక్స్ లో రిలీజ్ చేశారు. %పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబినేషన్ లో రూపొందుతున్న మూవీ ది రాజా సాబ్. హారర్ కామెడీ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది జనవరిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. సంక్రాంతి పండుగ కానుకగా వరల్డ్ వైడ్ గా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో సందడి చేయనుంఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు క్రియేట్ అవ్వగా.. వాటిని అందుకుంటామని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అందుకు తగ్గట్టే హార్డ్ వర్క్ కూడా చేస్తున్నారు. అయితే సినిమాను 2026 జనవరి 9వ తేదీన ఐమాక్స్ వెర్షన్‌తో సహా అన్ని ఫార్మాట్ లలో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుందని ఇప్పటికే తెలిపారఇప్పటికే సినిమాకు సంబంధించిన టీజర్, గ్లింప్స్ కూడా ఐమ్యాక్స్ లో రిలీజ్ చేశారు. దీంతో మూవీ ఐమ్యాక్స్ వెర్షన్ కోసం అంతా వెయిట్ చేస్తున్నారు. అయితే ఓవర్సీస్ లో ఆ ఫార్మాట్ లో ఇప్పుడు రాజా సాబ్ సినిమా రిలీజ్ అవ్వడం లేదని తెలుస్తోంది. ఈ మేరకు డిస్ట్రిబ్యూషన్ సంస్థ పోస్ట్ పెట్టింఓవర్సీస్ ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా సినిమాస్.. విదేశాల్లో రాజాసాబ్ ను రిలీజ్ చేయనుంది. అయితే ఇప్పుడు ఓవర్సీస్ లో ఐమ్యాక్స్ ఫార్మాట్ లో రాజా సాబ్ రిలీజ్ అవ్వడం లేదని సోషల్ మీడియాలో తెలిపింది. అవతార్ 3, ఐమ్యాక్స్ మధ్య నాలుగు వారాలు ప్రత్యేక ఒప్పందం ఉండడమే అందుకు కారణంగా వెల్లడించిందిఅందుబాటులో ఉన్న అన్ని ఇతర ప్రత్యేక ఫార్మాట్ ల్లో సినిమా చూడండని కోరింది. అయితే ఆ ఫార్మాట్ లు కూడా నాలుగు వారాల పాటు అవతార్ 3తో ఒప్పందం చేసుకుని ఉన్నాయని, కానీ ఎప్పటిలాగే వీలైనన్ని ఎక్కువ ప్రత్యేక ఫార్మాట్ షోలను పొందేందుకు తాము తీవ్రంగా కృషి చేస్తున్నామని ప్రత్యంగిరా తెలిపిందినిజానికి.. అవతార్ -3 మూవీ డిసెంబర్ 19వ తేదీన రిలీజ్ కానుంది. రాజా సాబ్.. జనవరి 9వ తేదీన విడుదల అవ్వనుంది. రెండింటికి మధ్య నాలుగు వారాల కన్నా తక్కువ గ్యాప్ ఉంది. కాబట్టి ఇప్పటికే అవతార్ మేకర్స్.. ఐమ్యాక్స్ తో ఒప్పందం చేసుకోవడంతో రాజా సాబ్ పై ఆ ఎఫెక్ట్ పడింది. ఐమ్యాక్స్ ఫార్మాట్ లో రిలీజ్ కావడానికి వీలు లేకుండా పోయింది. దీంతో కొందరు ఓవర్సీస్ ఫ్యాన్స్ నెట్టింట నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at ,HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com